
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 9 మే 2025 13 పేజీలు



# రైతన్న.. జర జాగ్రత్త..!

- మార్కెట్లో నకిలీల బెడద
- విత్తనాలు, ఎరువులపై ఓ కన్నేయాల్సిందే..
- అన్నదాతకు అధికారుల అవగాహన





సూర్య కాల్వ శ్రీరాంపూర్

వ్యవసాయ సీజన్ వచ్చిందంటే చాలు.. అన్నదాత జాగ్రత్త పడాల్సిన పరిస్థితి నెలకొంది.. మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువుల ప్రభావం పెరిగి పోవడంతో ఏది అసలిదో.. ఏది నకిలీతో కూడా గుర్తుపట్ట రాకుండా ఉంది.. ప్రస్తుత వ్యవసాయ సీజన్ లోనూ రైతన్నలు నకిలీ ఎరువులు, విత్తనాల బారిన పడకుండా వ్యవసాయ అధికారులు అన్నదాతను అప్రమత్తం చేసే చర్యలు చేపట్టారు. 2లో



## వంద పడకల
# ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ

- 50 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్..
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వాసుపత్రిలో వైద్యం సేవలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు అన్నారు. గురువారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని 51 కోట్ల వ్యయంతో (మిగతా 2లో)



## జూనియర్ కళాశాలలను
# పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ 2లో
- ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

సూర్య, రాజన్న సిరిసిల్ల.



## ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో
# భద్రత ఏర్పాట్ల పై సీపీ సమీక్ష

సూర్య-గోదావరిఖని:

- అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండండి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా 2లో



# రైతన్న.. జర జాగ్రత్త..

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

**సాగుకు సిద్ధమైన అన్నదాత.**

అన్నదాతలు ఆరుగాలం కష్టపడి శ్రమటోర్చి పంటలు సాగు చేసే విధానంలో విత్తనాలు, ఎరువులే కీలకం. రైతులు వర్షాకాలం పంటల సాగుకు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తూ సన్నద్ధమవుతున్నారు. విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. అయితే మార్కెట్లో నకిలీల బెడద ఎక్కువగా ఉన్నందున రైతులు అప్రమత్తంగా లేకుంటే మోసపోయే ప్రమాదం ఉంటుంది. అధిక లాభాల కోసం విత్తనాలు ఎరువుల దుకాణాల యాజమాన్యం నకిలీలవి అంటగట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో విత్తనాలు ఎరువులపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా రైతులకు సూచనలు అందజేస్తున్నారు.

**- విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు.**

వ్యవసాయ శాఖ లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి. విక్రయదారు ఇచ్చే కరపత్రాలు తీసుకుని వాటిలో పేర్కొన్న అంశాలు చదవాలి. బిల్లు తప్పకుండా సరిగా తీసుకోవాలి. బిల్లుపై విక్రయిదారు పేరు, కేంద్ర రాష్ట్ర అమ్మకపు పన్ను నెంబరు, రైతు పేరు గ్రామం పేరు విక్రయదారి సంతకము, తేదీలు, రకం పేరు, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, గడువు తేదీలు, నికర తూకము కంపెనీ పేరు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలి. అప్పు పద్ధతిలో కొనుగోలు చేసిన తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి. విప్పి ఉన్న, సంచులు పగిలిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాల నుంచి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దు. కొనుగోలు చేస్తే విత్తన ప్యాకెట్టు సీసా సంచి డబ్బాలపై సీలు ఉందో లేదో నిర్ధారించుకోవాలి. కొనుగోలు చేసిన సరుకును డీలర్ వద్దే తూకం వేయించాలి. విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంట కాలము పూర్తయ్యే వరకు దాచి పెట్టుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసి ఇంటికి తెచ్చిన తరువాత మొలక శాతాన్ని చూసుకోవాలి. మొలకశాతం సంతృప్తికరంగా ఉంటేనే విత్తనాలను వాడుకోవాలి ములకెత్తి దశ పూత దశలో పంటలో లోపం కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలి.

**- ఎరువులు కొనేముందు ఇవి తప్పనిసరి.**

వ్యవసాయ శాఖ లైసెన్సు పొందిన డీలర్ల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలి. మిషన్ కుట్టుతో ఉన్న ఎరువుల సంచులనే కొనాలి ఒకవేళ చేతికొట్టు ఉంటే ఫీల్ ఉందో లేదో చూసుకోవాలి. ప్రామాణిక పోచకాల వివరాలు, ఉత్పత్తి చేసిన సంస్థ ఉత్పత్తిదారుడి పేరు ఉంటేనే కొనాలి. చిల్లులు పడి చిరిగిన ఎరువుల బస్తాలను కొనవద్దు. అన్య పదార్థాలు కలిస్తే ఆ ఎరువు కలితీదిగా గుర్తించాలి. కొనుగోలు సమయంలో డీలర్ రికార్డులో రైతు విధిగా సంతకం చేయాలి. ఎరువుల నాణ్యత పై అనుమానం ఉంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో ఎరువులను పరీక్షలకు పంపించాలి.

**- పురుగుల మందుల విషయంలో.**

వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు శాస్త్రవేత్తల సూచనల మేరకే పురుగుల మందులు కొనాలి. పురుగు మందు డబ్బాలపై డైమండ్ ఆకారంలో పురుగుమందు స్థాయిని తెలిపే రంగులు ఉంటాయి. అత్యంత విషపూరితమైతే ఎరుపు రంగు విషపూరితమైతే నీలిరంగు స్వల్ప విషపూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులు ఉంటాయి. పురుగుమందులు రెండు మూడు రకాలు కలిపి వాడరాదు. వాడిన డబ్బాలు సీసాలను ధ్వంసం చేసి గోతిలో పూడ్చి పెట్టాలి. పురుగుమందుల వాడకానికి వినియోగించిన పాత్రలను ఇతర అవసరాలకు ఉపయోగించవద్దు.

**రైతులు సూచనలు పాటించాలి.**

**- నాగార్జున, మండల వ్యవసాయ అధికారి, కాల్వ శ్రీరాంపూర్.**



వానాకాలం పంటల సాగుకు వినియోగించే విత్తనాలు ఎరువులపై రైతులు అవగాహన కలిగి ఉండాలి. విత్తనాలు ఎరువులు పురుగుమందులు కొనుగోళ్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి.

## వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ

*(మొదటి పేజీ తరువాయి)*

50 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసేందుకు వైద్యశాఖ అధికారులతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు అందించేందుకు పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు అప్గ్రేట్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఆసుపత్రికి ప్రతిరోజు సుమారుగా 800 మంది పైగా వైద్య సేవల నిమిత్తం వస్తున్నట్లు తెలిపారు.మాత శిశు కేంద్రంలో నెలలో సుమారుగా 200 సుఖప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. గర్భవతుల కోసం ప్రత్యేకంగా స్కానింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఆర్థోపెడిక్, డెంటల్, జనరల్ సర్జరీ లు కూడా ప్రభుత్వాసుపత్రిలో పెరిగాయని అన్నారు.టు డి కో, ఈసీజీ తోపాటు ఎంజియోగ్రామ్ పరీక్షలు, అన్ని రకాల రక్త నమూనా పరీక్షల కోసం అవసరమైన వైద్య పరికరాలను రోగుల కోసం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఈ సందర్భంగా తెలిపారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలను ప్రభుత్వాసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తి చేస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే నాణ్యమైన వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ఆరోగ్య శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలను పకడ్బందీగా నిర్వహించాలి

**- లెక్చరర్లకు బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు**

**-ఫేయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ**

**- జూనియర్ కళాశాలల అడ్మిషన్స్ పెంచాలి**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్ 2025 ఫలితాల విశ్లేషణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అడ్మిషన్స్, కళాశాలలో మౌలిక వసతులు కల్పన, రవాణా ఏర్పాట్లు, విద్యార్థుల సంక్షేమం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పోలీసు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే లెక్చరర్లు, ఇతర సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉతీర్ణత శాతం పెంచాలని అన్నారు. గత 10సంవత్సరాలలో ప్రశ్నా పత్రాలలో వచ్చిన ముఖ్యమైన పాఠ్యాంశాలను అభ్యాసన చేయించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్స్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి స్టాఫ్, లెక్చరర్ కు కళాశాలలో జరిగే అడ్మిషన్స్ పై లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల సాధించిన మెరుగైన ఫలితాలు, మన దగ్గర ఉన్న నాణ్యమైన లెక్చరర్స్ వసతులను వివరిస్తూ అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. కళాశాలల అనుమతులు, అఫిలేషన్ రెన్యూవల్ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమీప రోడ్ల నుంచి ఆర్టీసీ బస్సులు నడిచేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్ , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజా మనోహర్ రావు, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి భారతి, విద్యా, ఫైర్ శాఖల అధికారులు, ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్ల పై సీపీ సమీక్ష

**సూర్య-గోదావరిఖని:**

పాకిస్తాన్‌లోని ఉగ్రవాది స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిగిన వైమానిక దాడుల నేపథ్యంలో ప్రజలకు భద్రత పై అవగాహన కల్పించడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల పై నిఘా పెంచి రక్షణ, భద్రతా వ్యవస్థ లను మరింతగా పటిష్టం చేయాలని ఆయా శాఖల అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఇక్కడి పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్ సిఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు, రామగుండం కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసిపిలతో సీపీ భద్రతా పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ పరంగా ప్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని ప్రభుత్వ శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇండస్ట్రియల్ సంస్థల వద్ద భద్రతను పెంచాలని, అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు. సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇంకా ఈ సమావేశం లో మంచిర్యాల డీసీపీ భాస్కర్, పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, సిఐఎస్ఎఫ్ అధికారులు సుధేష్ జంకర్, సర్వర్, ఎస్.ఏ.రాజు, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం డి.లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య హుజురాబాద్**



రాష్ట్ర బిసి, సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మదిన వేడుకలు గురువారం హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ లో రక్తదానం, మొక్కలు నాటే కార్యక్రమం, రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పేరుపొందిన పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రిగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో ముందున్నారని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని, మరిన్ని గొప్ప పదవులు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, సీనియర్ నాయకులు సొల్లు బాబు, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, మహిళా పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, మహిళా మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, గోస్కుల నాగమణి, తరుణ్, సంపంగి అరుణ్ కుమార్, మిడిదొడ్డి రాజు, కరీమ్, హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, మేకల రాజ్ కుమార్, చల్లూరి విష్ణువర్ధన్, పంజాల రాజు గౌడ్, పిట్ల సాయి, బాలు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో పొన్నం జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినోత్సవ సందర్భంగా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల గ్రౌండ్లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ బ్లాక్- బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ మంత్రి ఎన్ ఎస్ సి ఐ నాయకునిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అందరికన్నా ముందు పోరాటం చేసి రాష్ట్రం ఏర్పడడంలో ముఖ్య భూమిక పోషించాలని కొనియాడారు పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉంటూ రాబోయే రోజులలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు జమ్మికుంట వాకర్స్ అసోసియేషన్ జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వాకర్స్ కసుభోజుల వెంకన్న, సలీం, కనకం తిరుపతి, ప్రభుదాస్, గుండేటి శ్రీధర్, ఎదులాపురం, వెంకన్న, కొండరాజు, తిరుపతి శ్రీనివాసు, సిటికేసి కోటి తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 9 మే 2025



# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక

**- చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్**

**సూర్య, చందుర్తి**

ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..గురువారం చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 13 ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు..వారు మాట్లాడుతూ కొత్తపేట గ్రామంలో 13 ఇల్లు నిర్మాణ దశలో ఉన్నాయని ఇప్పటికే బేస్ మెంట్ పూర్తి చేసుకొని నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నా యని అన్నారు..రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో



ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకూడా నియోజకవర్గం లో నిర్మాణం చేయలేదని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుం దని పైలెట్ ప్రాజెక్టు కింద కొత్తపేట గ్రామం ఎంపిక కబడినట్లుతెలిపారు..మంజూరైన లబ్ధిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్న ందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టా రని అన్నారు.గ్రామంలోని కొలకని రామవ్వ ఇల్లు లేదని ప్రభుత్వ విప్ కు తెలుపగా వెంటనే ఇల్లు మంజూరు చేయాలనీ అధికారులను ఆదేశిం చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి. మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ రుద్రంగి ఏ యం సి చైర్మన్ చెలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, శంకర్, కృష్ణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యపై ప్రభుత్వం స్పందించాలి

**సూర్య, ఇల్లంతకుంట.**

మండలంలోని ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే పనులను ప్రారంభించాలని సామాజిక ఉద్యమకారుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపల్లి రాకేష్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన వైద్యం కోసం మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,బస్ స్టాండ్ ఆవరణ లో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనేక సార్లు యువజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార, ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేపట్టగా, దీక్షలు కొనసాగుతున్న



సందర్భం లో ప్రస్తుత ఎమ్మెల్యే, టీడీపీ పార్టీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న డా.కవ్వంపల్లి సత్యనారాయణ నారాయణ దీక్షలకు సంఘీభావం తెలిపి సమస్యలపై పోరాటాలు చేస్తున్న మమ్మల్ని అభినందించినట్లు గుర్తు చేస్తూ తెలిపారు. పోరాటాల ఫలితమే 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసిందని,అదే విధంగా మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,బస్ స్టాండ్ ఆవరణలో సులబ్ కాంప్లెక్స్ వెంటనే ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈ నెల 11 న ఇల్లంతకుంట మండల సమస్యలపై అఖిలపక్షం పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మండల ప్రజా సమస్యలపై సామాజిక స్పృహ కలిగిన మేధావులు, యువకులు, సామాజిక ఉద్యమ కారులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ లకు అతీతంగా పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాలని కోరారు.ఈ సమావేశంలో బహుజన ఉద్యమ కారుడు ఏనుగుల లింగన్న, యువజన సంఘాల జేఏసీమండల కన్వీనర్ మామిడి విజయ్, నాయకులు దాసరి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**సూర్య, బోయినపల్లి.**



రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58 వ జన్మదిన వేడుకలను బోయినపల్లి మండల కేంద్రం లో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి టపాసులు పేల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కూస రవీందర్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని వేములవాడ రాజా రాజేశ్వర స్వామి నీ వేడుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏ ఏం సి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్,కాంగ్రెస్ నాయకులు సంబ లక్ష్మీ రాజం, ఏనుగుల కనకయ్య, బోలు మాల శంకర్,నాగుల వంశీ,అనుముల హరి కృష్ణ, పిట్టల రమేష్, ఏనుగుల ప్రశాంత్ తదితరులున్నారు.

### దత్తాత్రేయ ఆలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు

**సూర్య, బోయినపల్లి.**



ఇండియా పాకిస్తాన్ యుద్ధం జరుగుతున్న నేపథ్యం లో ఇండియా ఆర్మీకి ఎలాంటి అవాంఛనాలు జరగకుండా యుద్ధంలో విజయం సాధించాలని బోయినపల్లి మండలం వరద వెల్లి దత్తాత్రేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సారంపల్లి రాజు, జనగం లక్ష్మణ్, ఆవుల లక్ష్మణ్, ఇల్లెందుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షునిగా వేముల సత్యనారాయణ

**సూర్య, బోయినపల్లి.**



బోయినపల్లి మండల కేంద్రంలో గురువారం మండల పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేముల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా ధ్యావనపల్లి కనకరాజు, ఎన్నికైనారు ఈ సందర్భంగాసత్యం మాట్లాడుతూపద్మశాలిలు ఉన్నతికి అభివృద్ధికి కృషి చేస్తానని తన పదవికి న్యాయం చేస్తానని తనకు ఈ పదవి రావడానికి కారకులైన మండల పద్మశాలి అధ్యక్ష కార్యదర్శులు మండల , గ్రామ కుల బంధావులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగలో చల్మెడ

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండు గ గురువారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం నకు బిఆర్ఎస్ పార్టీ వేము లవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో అయన వెంట చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిలుక పెంటయ్య, ఏనుగుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు జమున, లక్ష్మణ్ రావు, నాయకులు పరుశరాములు, రమేష్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు జలంధర్, ఆనంద్, కమలాకర్, రవి గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సమస్యలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తికి బార్ కార్యవర్గం వినతి

**సూర్య, వేములవాడ**




వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గం గురువా రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజని మర్యాదపూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా వేములవాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు, ఫస్ట్ అడిషనల్ కోర్టు, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టుకు బదిలీ చేయుట, కోర్టు బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం, తదితర అంశాలపై వినతిపత్రం సమర్పిం చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిని మాధవి, జిల్లా న్యాయ సేవాధి కారిక సంస్థ కార్యదర్శి రాధికా జశ్వాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, రాజన్న లడ్డు ప్రసాదం అందజే శారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, లైబ్రరీ సెక్రెటరీ పంపరి శంకరయ్య, కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, తమ్మిరి అన్నపూర్ణ పాల్గొన్నారు.

## సిబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్**

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు,వీర్నపల్లి మండల కేంద్రములో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందని, రాష్ట్రంలోని 16 లక్షల మంది నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు, దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇప్పుడు కొత్తగా సిబిల్ స్కోర్ తప్పకుండ ఉండాలనే నిబంధనతో లక్షల మంది యువతను ఈ స్కీమ్కు దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు,ఉపాధి లేకపోవడం వల్లనే యువత ప్రయివేట్ లోన్స్, బెట్టింగ్ ఇతర యాప్లో రూపంలో అప్పులు తీసుకుంటున్నారనీ, ఇలాంటి వారికి సిబిల్ స్కోర్ తగ్గుతుందన్నారు,రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలన్నారు, ఎటువంటి నిబంధనలు పెట్టకుండా అందరికి ఉపాధి కల్పనకు ఈ స్కీమ్ ద్వారా ఇవ్వాలని అన్నారు.

## ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాల తో ఉండాలని,మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాల రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు,ఎల్లె లక్ష్మీనారాయణ,గుండ్ల పెల్లి గౌతమ్,అన్నల్దాస్ భాను,ఆడెపు చంద్రకళ,మాజీ కౌన్సిలర్ లు వేముల రవి,కుడిక్యాల రవి,19వ వార్డు ఇంచార్జ్ బొద్దుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు జన్మదిన శుభాకాంక్షలు

**సూర్య, బోయినపల్లి.**



రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన పురస్కరించుకొని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంత రం బోయిన్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు, మైత్రి రిపోర్టర్ నల్లగొండ వేణు కుమార్ కలిసి పుష్పగుచ్ఛము ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు సంబ లక్ష్మీ రాజం, ఏనుగుల కనకయ్య లు ఉన్నారు

# గ్రామ గ్రామానికి ఆర్టీసీ సేవలు

## - అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరిలక్ష్మణ్ కుమార్

**సూర్య పెగడపల్లి**





మారుమూల గ్రామ గ్రామానికి ఆర్టీసీ సేవలు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించినట్లు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలం లోని కీచులాటపల్లి, ఎల్లాపూర్, రామ బద్రుని పల్లె, ఏడు మొటల పల్లె మీదుగా కరీంనగర్ కు బస్ సర్వీసును గురువారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, డిపో డిఎం శ్రీనివాస్‌తో కలిసి రామ భద్రుని పల్లి గ్రామంలో బస్ సేవలు ప్రారంభించారు. గ్రామ ప్రజలు గత వారం రోజుల క్రితం తాగునీటి సౌకర్యార్థం విప్ ను అడగగా నూతన బోరు వేయించి ప్రారంభించారు. రేషన్ సరుకుల కోసం గ్రామస్తులు ఎల్లాపూర్‌కు వెళ్లకుండా గ్రామంలోనే నూతనంగా రేషన్ షాప్ ఓపెన్ చేసి ప్రజలకు సన్న బియ్యం పంపించేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామానికి ఆర్టీసీ సేవలు అంది స్తామని, ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలుస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఓరుగల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, నాయకులు కాసవిన్ కుమార్, లింగారెడ్డి, మందపల్లి అంజయ్య, మధు పటేల్, సంధి మల్లారెడ్డి, చాట్ల విజయభాస్కర్ పూసల తిరుపతి, కడారి తిరుపతి, పురుషోత్తం అనిల్ గౌడ్, కొండం మధుసూదన్ రెడ్డి, అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ, దీకొండ మహేందర్ , చెట్ల కిషన్ లింగంపల్లి మహేష్, రంగు మహేందర్, రాచకొండ రాజశేఖర్, మంద శ్రీనివాస్, మిట్ట పల్లి రాజేందర్ రెడ్డి, లింగంపల్లి నరేందర్, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి జీల రాకేష్ యాదవ్, నిశ్చిత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి సుంకరి రవి, తడగొం డ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాల రేటును తగ్గించండి

## - అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మాతృ మరణాలను తగ్గించాలని అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. జగిత్యాల సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో గురువారం వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తో కలిసి 2023 నుండి 2025వ సంవత్సరా లలో జరిగిన మాతృ మరణాలపై వైద్యాధికారు లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భవతిగా నమోదు చేసినప్పటి నుండి క్రమం తప్పకుండా ఆంటీనేటల్ చెకప్ లు చేయించవలెననీ, హైరిస్క్ ప్రెగ్నెన్సీస్ ఉన్నట్లయితే జాగ్రత్తగా వారిని గైనకాలజిస్ట్‌కు చూపించవలె నని తెలిపారు. జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి ముందుగా మాతృ మరణాల నివేదికను సమర్పించారు. అనంతరం వైద్యాధికారు లు వారి యొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరిగిన మాతృ మరణాల నివేదిక ను సమర్పించగా కమిటీలోని సభ్యులంతా మాతృ మరణాలు జరగకుండా తప్పించి మార్గాలను అన్వేషించాలని సూచించారు. గర్భిణీగా నమోదై నప్పుడే అన్ని రకాల పరీక్షలతో పాటు 2 డి ఎకో, స్కానింగ్‌లు చేయించినట్లయితే వారికి వచ్చిన వ్యాధులను సులభంగా గుర్తించి చికిత్స అందించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిం డెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎండి సమీయుద్దీన్, డాక్టర్ ఎన్ శ్రీనివాస్,డాక్టర్ ఏ శ్రీనివాస్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మిని,డాక్టర్ సాయి సుధా, మత్తువైద్య నిపుణులు డాక్టర్ కోట సుధీర్, వైద్యాధికారులు డాక్టర్ సతీష్, డాక్టర్ అంజిత్ రెడ్డి, డాక్టర్ సింధుజ,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, సూపర్వైజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికులు చేసిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్‌పై న్యాయవాదుల భారీ ర్యాలీ

**సూర్య-కోరుట్ల**




కాశ్మీర్‌లోని పహాల్గాంలో ఉగ్ర వాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వ హించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని ఈ సక్సెస్ భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల బార్ అసోసి యేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ అన్నా రు. భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా గురువారం కోరుట్లలోని బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భారత్ -పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు నుంచి జాతీయ రహదారి వెంబడి బైకులపై న్యాయవాదులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రధాన కూడళ్ల వద్ద బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొ న్నారు. ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్,జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సుతారి నవీన్ కుమార్, ఫసియోద్దీన్,లైబ్రరీ సెక్రెటరీ మర్రిపల్లి గంగాధర్,జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాస భక్తుల రాజశేఖర్, సీనియర్ న్యాయవా దులు గంద్ర ప్రవీణ్ కుమార్, తోకల రమేష్, ఆడెపు వినోద్, గాంధారి శ్రీనివా స్,జూనియర్ నాయవాదులు అల్లె రాము, బద్రి సృజన్, లావుడ్యా రాకేష్, గణేష్, వివేక్,శ్రీనివాస్, అనిల్, రాజు, రాజేందర్, రమేష్,శివకుమార్ పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం సేకరణ

## - జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం సేకరణ సజావుగా నడు స్తుందని జిల్లా సహకార అధికారి సి. హెచ్. మనోజ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల వ్యవసాయ మార్కెట్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., జగిత్యాల ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధర్నా చేసిన నేప థ్యంలో గురువారం నాడు జిల్లా సహకార అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, జితేంద్ర ప్రసాద్ చల్ గల్ మార్కెట్ యార్డ్‌ను సందర్శించినారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి ఒక ప్రకటన జారీ చేశారు. చల్ గల్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లుకు తరలించి నట్టు, ఈ అంశం లో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లనట్టు తెలిపారు. జిల్లాలో గన్నిల కొరత లేదని రైతులకు తగినన్ని గన్నీలు అందుబాటులో ఉన్నట్టు జిల్లా సహకార అధికారి వివరించారు. గురువారం జిల్లాలో 1,52,000 క్వింటాల ధాన్యం కొనుగోలు చేసినట్టు దాన్ని సేకరణలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలో ఐదవ స్థానంలో ఉన్నట్లు జిల్లా సహకార అధికారి వివరించారు.

# మాజీ మంత్రి పరామర్శ

**సూర్య పెగడపల్లి**



మండల కేంద్రానికి చెందిన గుర్రం మురళి, గుండెపోటు తో మృతి చెందగా, మండ లంలోని లాగలమర్రి గ్రామానికి చెందిన హను మండ్ల వికాస్ రెడ్డి విద్యుత్ షాక్‌తో మృతి చెందగా బాధిత కుటుంబాలను గురువారం బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి, మృతి పట్ల విచారం వ్యక్తం చేసి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, పార్టీ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, రాజేశ్వరరావు, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మాదారపు కరుణాకర్ రావు,సంజీవరెడ్డి,బోగ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌ను ఎగతాళి చేసిన ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలి

## - పోలీసులకు భారత్ సురక్ష సమితి నాయకుల పిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఆపరేషన్ సిందూర్‌పై అవమానించేలా పేస్ బుక్‌లో పోస్ట్ చేసిన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల ని భారత్ సురక్ష సమితి నాయకులు జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ కు పిర్యాదు చేశారు.గురువారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నాయకులు శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై దేశ ద్రోహి కేసు నమోదు చేయాలని జగిత్యాల పట్టణ సిఐ వేణు గోపాల్‌ను కోరారు.ఈ సందర్భంగా బి ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో శాతవాహన యూనివర్సిటీ ప్రొ.సూరేపల్లి సుజాత ఆమె పేస్ బుక్‌లో పెట్టిన ఓ పోస్టు ఇండియన్ ఆర్మీ, దేశ ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా ఉందనీ,ఆమె తన సామాజిక మాధ్యమంలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా "సిందూరం అంటే రక్త సిందూరం లాంటిదా? నేవేదో భక్తి,పూజ,శుభానికి సంకేతం అనుకునేదాన్ని యుద్ధాలు శవాలను, శకలాలను మిగులుస్తాయి కానీ శాంతిని కాదు" అంటూ ఆమె ఫేస్బుక్లో బుధవారం పోస్టు చేయాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ పోస్టుపై దేశ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు.మరో వైపు ఆపరేషన్ సిందూర్ను ఎగతాళి చేసిన ప్రొ.సుజాత ముమ్మాటికి దేశ ద్రోహి అని ఆపరేషన్ సిందూర్‌ను తప్పుబట్టేవిధంగా ఆమె వ్యవహరించిన తీరు దుర్మార్గమని ఆమె రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యు రాలిగా ఉండి సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె పై దేశ ద్రోహి కేసు నమోదు చేసి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని రాజు ప్రభుత్వాన్ని కోరారు.

## తల్లీ, తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది

### - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో తల్లీ తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రినీ కోల్పోయిన పిల్లలు,వారి సంరక్షకులతో





స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు.ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ పాల్గొన్నారు.

## 'ఖని'లో ఆపరేషన్ చబుత్రా...

### - అర్ధరాత్రి దాటాక యువత రోడ్లపైకి రావద్దు - సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ పడత రమేష్ పర్యవేక్షణలో బుధవారం అర్ధరాత్రి తర్వాత ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఆపరేషన్ చబుత్రా అనే కార్యక్రమాన్ని పోలీసులు చేపటారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి బైక్‌లపై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లపై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిని గుర్తించారు. రోడ్లపై అనుమానస్పదంగా తిరుగుతున్న 60 మంది యువకులను, 29 బైక్‌లు, ఒక కారు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి, పట్టుబడిన వారిపై ఈ-పెట్టీ కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్



నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనా రెడ్డి గారు మాట్లాడుతూ అత్యవసరం అనుకుంటే తప్ప రాత్రి సమయాల్లో యువత ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావద్దని, అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా రోడ్లపై తిరగకూడదని హెచ్చరించారు. రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల బాధ్యతగా నడుచుకోవాలని, రాత్రి సమయాల్లో అనవసరంగా ఇంటి నుంచి బయటికి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. యువత ఏలాంటి చెడు మార్గాలకు ఆకర్షితులు కాకుండా ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధనకు కృషి చేయాలని సీఐ ఇంద్రసేనారెడ్డి కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో త్రాగునీటి సమస్యపై జాగ్రత్తలు తీసుకోవాలి

### - జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సాధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పేర్కొన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,శానిటేషన్ క్రమం తప్పకుండా నిర్వహించాలని,ట్రేడ్ లైసెన్




క్రమం తప్పకుండా రెన్యువల్ చేయించాలని మరియు కొత్త లైసెన్స్ మే31లోపల పూర్తి చేయాలని, గ్రామాల్లో శానిటేషన్ ప్లాన్ రూపొందించిదానికి అనుగుణంగా పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని, ఉపాధి హామీ పనులపై సూచనలు పాటించాలని,లేబర్ బడ్జెట్‌పై చర్చించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీటితోపాటు గ్రామాల్లో పారిశుద్ధ పనులు, సెగ్రిగేషన్ షెడ్ నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ, పీఎం విశ్వకర్మ పథకం, పొడి చెత్త అమ్మకం, గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఇన్సూరెన్స్ రెన్యువల్, పంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ చేపించడం, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారికి రాజీవ్ యువ వికాస్ పథకం అమలు తదితర వాటిపై దృష్టి సారించాలని, న్యాయబద్ధంగా అర్హులైన వారికి చెందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరీఫ్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య- సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కన్నాల సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 1992 ఏసెస్సీ బ్యాచ్ మిత్రులు ఆ కుటుంబానికి చేయూత అందించి అండగా నిలిచారు. స్థానిక బీజేపీ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 10 వేల ఐదు వందల రూపాయల నగదుతో పాటు 10 వేల విలువ గల బియ్యం, వంట సామగ్రిని అందించారు. సురేష్ అంత్యక్రియలకు సహాయం చేసిన తోటి మిత్రుడు ఐలా సాంబమూర్తి, కందునూరి కుమార్‌లకు మిత్ర బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజబీంకర్ శ్రీనివాస్,కామని వెంకట రమణ, విజయ్,సర్వర్ పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే


**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ని గురువారం ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి టాస్ వేసి ప్రారంభించారు. టెన్నిస్ బాల్‌తో నిర్వహించే ట్రోనీ లో అండర్ 14, 19, 20లో క్రీడాకారులు పాల్గొనున్నారు. క్రీడాకారుల పరిచయ అనంతరం వారితో ఎమ్మెల్యే క్రికెట్ ఆడి అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గురువారం పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ సభ్యులు మంథని సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అనాధలకు పండ్లు పంపిణీ, అన్నదానం చేశారు. అనంతరం మంథని సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్.ఎస్.యూ.ఐలో చురుకుగా పని చేసిన పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తించి కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ టికెట్ కేటాయించగా గెలిచి తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పోరాటం చేశారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పొన్నం ప్రభాకర్ పోరాడారని కొనియాడారు. రాష్ట్ర మంత్రిగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న గొప్ప వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మే 17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఇంటర్‌లో గణితం లో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్ మెన్ (సివిల్), డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 200500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 98490 81489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మండలంలోని గౌరెడ్డిపేటలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆద్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఐకెపి ఎపిఎం సంపత్ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎపిఎం సంపత్ మాట్లాడుతూ మహిళలు కుట్టు శిక్షణ పొంది ఉపాధి పొందడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ధనలక్ష్మి, సీసీ సతీష్, సీఏ కవిత, రమ్య, ట్రైనర్ లావణ్య, పంచాయితీ కార్యదర్శి తిరుపతి, కొమ్ము అభిలాష్, హెచ్ఎం షమీఖాన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

# తలసేమియా పై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తలసేమియాపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ తల సేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికా రులకు సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 12వ తారీకు వరకు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించవలెనని కోరారు. తల సేమియా వ్యాధిని అరికట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చిఏటు రక్త పరీక్షలు చేస్తున్నా యని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెళ్లికి ముందు సికిల్ సెల్ ఎనీమి యాకు సంబంధించిన వైద్య పరీక్షలు చేసుకొని వ్యాధి బారిన పడకుండా చూసుకో వాలని అన్నారు. మన జనాభాలో ప్రతి 100 మందిలో ఐదుగురు తల సేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి వాహకులు ఉన్నారు. ఏ ఇద్దరు వ్యాధి వాహకాలు కలిగిన వ్యక్తులు పెళ్లి చేసుకోకూడద ని ఒకవేళ పెళ్లి చేసుకుంటే పుట్టబోయే సంతా నం 50% మంది మంచి పిల్లలు, 25 శాతం మంది వ్యాధి వాహకులు, 25% మంది




వ్యాధిగ్రస్తులు పుడతారని అన్నారు. వ్యాధి గ్రస్తులకు జీవితాంతం ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాలని ఖరీదైన వైద్యం చేయించుకోవలసి ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినప్పటి నుండి 40 సంవత్సరాల వయసు వారు హెచ్చిఏటు రక్త పరీక్షలు చేసుకో వడం ద్వారా వ్యాధిని సకాలంలో గుర్తించి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయవచ్చని తెలిపారు.జిల్లా ఉప వైద్యాధికా రి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ తల సేమియా వ్యాధి వంశపారంపర్యంగా తల్లిదండ్రు ల నుంచి పిల్లలకు సంక్రమించే వ్యాధి అని ఇది ఆల్ఫా బీటా అనే రెండు రకాల కణాలు చేంజ్ వలన వస్తుంది, వ్యాధి యొక్క తీవ్రత మూడు దశల్లో కనిపిస్తుంది అని తెలిపారు. మైనర్ తల సేమియా ఇంటర్మీడియట్ మేజర్ తలసీమియా. మైనర్ తల సేమియా వచ్చిన వారిలో వ్యాధి తీవ్రత ఉండదు కానీ వారి సంతానానికి వ్యాధి నీ వ్యాప్తి చేయగలరు . ఇంటర్మీడియట్ మేజర్ తలసీమియాలలో హిమోగ్లోబిన్ తగ్గిన వారికి రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. రోగి శరీరంలో ఒక యూనిట్ రక్తం ఎక్కిస్తే ఒక గ్రామ్ హెచ్ బి పెరుగుతుంది. హిమోగ్లోబిన్ మెయింటెనెన్స్ కనీసం 10.5 శాతం ఉండేటట్లు చూసుకోవాలి. ప్రతి 15 రోజులకు ఒకసారి వీరికి రక్తం అవసరం. వ్యాధి లక్షణాలు జ్వరం రావడం, ఆకలి తగ్గడం, కామెర్లు, మూత్రం పసుపు రంగులో రావడం, ఇన్ఫెక్షన్లు జరగడం, మనిషి ఎదుగుదల నిలిచిపోతుంది. హిమోగ్లోబిన్ తగ్గడం తో ఎముకల సాంద్రత తగ్గి ఎముకలు విరిగిపో యే అవకాశం ఉంటుంది. వ్యాధిగ్రస్తుల ఐరన్ సంబంధిత మందులు, ఆహార పదార్థాలు, వంట పాత్రలు వాడరాదు. కాల్షియం ఎముకలను బలపరిచే పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీ సర్లు డాక్టర్ సమీయుద్దీన్, డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి,వైద్యాధికారులు డాక్టర్ రంజి త్ రెడ్డి, డాక్టర్ సతీష్,అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, డిపిఓ రవీందర్, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, విస్తీర్ణ అధికారులు శ్రీధర్, రాజేశం పర్యవేక్షకులు శ్రీనివాస్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**సూర్య,రాయికల్**

యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అలాగే సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని రాయికల్ తహసిల్దార్ ఎమ్ఎ ఖయ్యూం,మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు.రాయికల్ పట్టణంలో గల వివేకవర్ధిని హై స్కూల్ మైదానం లో 4వ జగిత్యాల జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు ఆటలతో పాటుగా చదువులో కూడ ముందుండాలని సూచించారు.వేసవి సమయంలో క్రీడలపై



మక్కువ పెంచుకొని,రాబోయే కాలంలో రాష్ట్ర,దేశం తరుపున పాల్గొని పతకాలు సాధించాలని అన్నారు.విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి క్రీడల్లో బాలికల విభాగంలో మొదటి బహుమతి వివేకవర్ధిని హై స్కూల్, రెండవ బహుమతి వారియర్స్ రాయికల్, మూడవ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీపూర్,వాగ్దేవి పాఠశాల మల్యాల,బాలుర విభాగంలో మొదటి బహుమతి ప్రతిభ హై స్కూల్ నూకపల్లి, రెండవ బహుమతి వివేకవర్ధిని హై స్కూల్ రాయికల్,3rd ప్రైజ్ సూపర్ సెవెన్ జగిత్యాల మరియు ఆక్స్ఫర్డ్ హైస్కూల్ జగిత్యాల విద్యార్థులు బహుమతులు సాధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ జి గౌతమ్,సౌమ్య రెడ్డి, మల్లీశ్వరి, నవీన్, భీమేష్, యశ్వంత్, సుమంత్, సురేం దర్,అక్షయ్,సాయి క్రీడాకారులు,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబా లను మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి పరామర్శిం చారు.మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన వాసరి రాయమల్లు,దసరేకుల రాజ్ కుమార్ లను పరామర్శించి,ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలియజేశారు.అలాగ రామాజీపేట గ్రామంలో ఇటీవల మరణించిన బద్దం సత్తమ్మ,వెంకట నరసయ్య కుటుంబాలను,రోడ్డు ప్రమాదంలో గాయపడిన నరేందర్ ను పరామర్శించారు.రాయికల్ పట్టణానికి చెందిన ఉపాధ్యాయు డు కన్నవేణి మల్లారెడ్డి కూతురు కన్నవేణి సంజన రెడ్డి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపి రాజ రెడ్డి,గుర్రం మహేందర్ గౌడ్,మ్యకల రమేష్,మహిపాల్ రెడ్డి,దివాకర్ రెడ్డి, రాకేష్ నాయక్, నాగరాజు, నరసయ్య, రాజేందర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,సంతోష్,సాగర్, హరీష్ రావు, కాశిరెడ్డి, హనుమండ్లు,విష్ణువర్ధన్, రవితేజ,జీవన్,రాజు,ఆకాష్,రాజు రావు,నారాయణ, వెంకటేశ్వర్లు, గంగారెడ్డి,రాయికల్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- మంథని బస్టాండ్ లో కేక్ కట్ చేసిన జిల్లా ఆర్టిఏ మెంబర్సురేష్**

**సూర్య, మంథని**

తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుక లను మంథనిలో ఘనంగా నిర్వహించారు. మంథని బస్టాండ్ లో జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ కేక్ కట్ చేసి మంత్రి ప్రభాకర్ కు



శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా మంథని సురేష్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి అనేక పదవులు అలంకరించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందా రని అన్నారు. తెలంగాణ బిల్లుఏర్పాటు సందర్భంగా పార్లమెంటు లో ముందు వరసలో ఉన్నారని అన్నారు. పలు పదవులకు వన్నె తెచ్చిన పొన్నం ప్రభాకర్ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తాటి సమ్మయ్య గౌడ్, పొన్నం మోహన్ గౌడ్, పొన్నం చంద్ర య్య గౌడ్, కమ్మగోని రవి గౌడ్, మాచిడి సత్యనారాయణ గౌడ్, తాటి సంతోష్ గౌడ్, ఆటో యూనియన్ నాయకులు ఎండి షఫీ, బొలిశెట్టి సతీష్, బండారి నవీన్, నాయి బ్రాహ్మణ నాయకులు మంథని రామచంద్రం, మంథని సూరి, మంథని ప్రదీప్, మంథని సాయి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మలేషియా అంతర్జాతీయ కరాటే పోటీలకు మెట్టు హాసిని ఎంపిక

**సూర్య మంథని**

ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 12వ తేదీ వరకు మలేషియాలోని హైపోసి టీ కౌన్సిల్ స్పోర్ట్స్ హాల్లో నిర్వహించే అంతర్జాతీయ కరాటే పోటీలకు మెట్టు హాసిని ఎంపికై ంది. పెద్దపల్లి జిల్లా మంథని కి చెందిన జపాన్ షిటోరి యు కరాటే అకాడమీ ఆధ్వర్యంలో



మెట్టు హాసిని 19 సంవత్సరాలు -61 కేజీలు కథ మరియు కుమితే విభాగాలలో ఎంపికైనట్లు శిక్షకులు కావేటి సమ్మయ్య తెలిపారు. ఈ అంతర్జాతీయ కరాటే పోటీల కు ఎంపికైన హాసినిని జపాన్ షిటోరియు శికొకాయి కరాటే ఇండియా అధ్యక్షులు భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, జపాన్ షిటోరియు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు పి.పాపయ్య, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య తో పాటు పలువురు అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణకు మౌలిక వసతుల పరిశీలన

**సూర్య మంథని**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని కి తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో మంథని నియోజక



వర్గంలో డిగ్రీ పూర్తి చేసుకున్న యువత కు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరపున యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ కల్పన ఇవ్వడానికి మౌలిక వసతులను పరిశీలించారు. పరిశీలన బృందంలో ఒకరైన శ్రీ పుష్యమిత్ర యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వైస్ ఛాన్సలర్ డా.సుబ్బారావు మరియు రిజిస్ట్రార్ డా . సుధాకర్ జొన్నల్ ఆదేశాల మేరకు ఈరోజు కళాశాలను సందర్శించి, కళాశాల లోని మౌలిక సౌకర్యాలు, వసతుల గురించి తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా వారిని సాదరంగా ఆహ్వానించి కళాశాలలోని వసతులు, సౌకర్యాల గురించి మరియు గత రెండు మూడు విద్యా సంవత్సరాల లో ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలను వారికి తెలియజేశారు. ఇదే విషయాన్ని పరిశీలకులు గౌరవ రిజిస్ట్రార్ కి సమాచారాన్ని అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీఎల్, ఎల్ హెచ్ డి ఆపరేటర్లకు గ్రేడ్ ఎంపికకు ఇంటర్వ్యూ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనిలో ఉన్న ఎస్డీఎల్, ఎల్ హెచ్ డి యంత్రాల ఆపరేటర్ల కు సి-గ్రేడ్ నుండి బి-గ్రేడ్ కై అర్హత కలిగిన ఉద్యోగులకు




వకీల్ పల్లి గని ఏజెంట్ కార్యాలయం నందు ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలో అర్హత కలిగిన ఇద్దరు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వకీల్ పల్లి గని ఏజెంట్ ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, అఫిషియేటింగ్ మేనేజర్ తిరుపతి, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఆర్థికచేయూత

**కాల్వ శ్రీరాంపూర్**

సూర్య కాల్వ శ్రీరాంపూర్ 02. మండలంలోని వెన్నంపల్లి గ్రామా నికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు కరాటే కిక్ బాక్సింగ్ కు ఎంపికై న వెల్తూరి నిహారిక, ఈర్ల శ్రీనితలకు మాజీ




జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ఆర్థిక చేయూతను అందించారు. ఈనెల 23, 24 ,25 తేదీల లో గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ పోటీల్లో పాల్గొనేందుకు వీరికి జెడ్పిటిసి ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్తులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై సర్కార్ ప్రత్యేక దృష్టి

## - 60 మందికి గాను 15.63 లక్షలు మంజూరు

**సూర్య - మానకొండూర్**

పేదల ఆరోగ్యంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వపరంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిం దన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రు ల్లోనే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ మందులు అందుబాటులో ఉంచుతోందన్నారు. అలాగే వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోం



దన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తుండగా, మరో వైపు వివిధ ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. నిరుపేదలకు ఆ సాయం వారికి ఎంతగానో మేలుచేస్తుందన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఎమ్మెల్యే కోరారు. 14వ విడత కింద మానకొండూర్ మండలానికి చెందిన 60 మంది కి 15లక్షల 63వేల 500 రూపాయలు మంజూ రైనట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహశీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ ప్రీతి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మల్లి ఓదెలు యాదవ్, ఆర్. తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర శ్రీకాంత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, మాతంగి సహదేవ్, బండెల మహేందర్, కోండ్ర సురేష్, సాయిరి దేవయ్య, మదుపు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## కరీంనగర్-2 డిపోను సందర్శించిన కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పగిడిమర్రి సోలమన్ ఈరోజు కరీంనగర్ - 2డిపోను సందర్శిం చారు. ఈ సందర్భంగా డిపోలో ఎలక్ట్రికల్ బస్సులకు సంబంధించి ఏర్పాటు చేసిన మౌలిక వస తులు, ఛార్జింగ్ పాయింట్లు, వాటి మేంటేనెన్స్ ప్రాక్టీసెస్ గురించివివరాలు తెలుసుకొని మరింత మెరుగైన సేవల కొరకు తగు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంట బి.రాజు, రీజ నల్ మేనేజర్, కరీంనగర్, బి.వెంకటేశ్వర్ రావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్), ఎస్.భూపతి రెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), ఎం. శ్రీనివాస్, డిపో మేనేజర్, కరీంనగర్-2 డిపో వున్నారు. అనంతరం కరీంనగర్ బస్ స్టేషన్ ను సందర్శించి వివిధ ప్లాట్ఫారాలపై ప్రయాణీకుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో వున్న బస్సులు, ప్రయాణీకులకు కల్పించిన త్రాగునీరు మొదలైన సదుపాయాలను పరిశీలించారు.

## మదర్సాలల్లో నివసించేవారి వివరాలు సేకరించాలి

**- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం లోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి మదర్సా లాల్లో నివసించే ఇతర రాష్ట్రాలకు చెందిన వారి యొక్క పూర్తి వివరాలను సేకరించేలా చర్యలు తీసుకోవాలని తిమ్మా పూర్ మండ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి గురువారం వినతపత్రం ఇచ్చారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు తహసీ ల్దార్ ను కలిసారు. ఇటీవల కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడుల్లో మృతి చెందిన విషయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వందల మంది నివాసం ఉంటున్నట్లు ఇంటలిజెన్స్ నివేదిక ఉన్న నేపథ్యంలో కరీం నగర్కు దగ్గరగా హైవేకు ఆనుకొని ఉన్నటువంటి మండ లం అయినందున అనుమానితుల కదలికలపై నిఘా ఉంచేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రంలో కోరారు. వివిధ గ్రామాల్లో గత ఇరవై ఏళ్ల క్రితం నుండి ఏర్పాటు చేసిన మదరసాలలో నివసించే తెలంగాణేతరుల వివరాలను సేకరించాలని కోరారు. భారత ప్రభుత్వంతో పాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తింపు లేకుం డా నివసించే తెలంగాణేతరులను వెంటనే వారి ప్రాంతాలకు పంపించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన క్రమంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం నూతనంగా తిమ్మా పూర్ భాధ్యతలు తీసుకున్న తహసీల్దార్ ను శాలువాతో సన్మానం చేసారు. జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధి కార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మల్లారెడ్డి, వేల్పుల ఓదయ్య, దుర్గుంటి శేఖర్ రెడ్డి, శాబోలు గణేష్, వేల్పుల అరవింద్ తదితరులు తహసీల్దార్ను కలిసిన వారిలో ఉన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మది నాన్ని ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పొన్నం ప్రభాకర్ కళాశాల కన్వీనర్ నుంచి ఎన్.ఎస్. యు.ఐ రాష్ట్ర అధ్యక్ష పదవి వరకు బాధ్యతలు చేపట్టి విద్యార్థి లోకానికి సేవలు అందించారని, అలాగే కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య, వీణవంక**



మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పుట్టినరోజు సందర్భంగా తన నివాసంలో మర్యా దపూర్వకంగా బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని గురు వారం కలిసి వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యా లతో నిండు నూరేళ్లు జీవించాలని, మరెన్నో పదవులు అధిరోహించాలని తెలిపారు.

## హుజురాబాద్ నూతన సిఐగా కరుణాకర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ సర్కిల్ టౌన్ నూతన సిఐగా టి. కరుణాకర్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరిం చారు. ఇంతకాలం హుజురాబాద్ టౌన్ సిఐగా పని చేసిన గుర్రం తిరుమల్ గౌడ్ ఐజిపి మల్టీ జోన్ 1కు బదిలీ చేయగా, సిఐడి విభాగంలో పని చేసిన కరుణాకర్ హుజురాబాద్ కు బదిలీ అయ్యారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనం తరం సిఐ కరుణాకర్ మాట్లాడుతూ హుజురాబాద్ శాంతిభద్రతల పరిరక్షణలో అందరి సహాయం తో ముందుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన సిఐకి ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం పనులకు భూమిపూజ

**సూర్య - మానకొండూర్**



మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవన నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ గురు వారం భూమిపూజ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణాన్ని త్వరితగ తిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సిహెచ్ వీవీఎస్ జనార్దన్ రావు, మండల విద్యాధికారి మధుసూదనాచారి, స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షు డు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పిట్టల సతీష్, మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, రామిడి తిరుపతి, రేమిడి శ్రీనివాస రెడ్డి, బండి మల్లేశం గౌడ్, రొడ్డ మహేందర్, కోండ్ర సురేష్, మదుపు ప్రేమ్ కుమార్, సాయిరి దేవయ్య, కనకం కుమార్, కనకం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తే మట్టెలు పంపిణీ

**సూర్య, గన్నేరువరం**



కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తే మట్టెలు పంపిణీ చేయడం జరి గింది. చొక్కల పల్లి గునుకుల కొండాపూర్ డైరీ చైర్మన్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చొక్కల సంపత్ మంజుల కుమార్తె కీర్తి పెండ్లికి పుస్తె మట్టల పంపిణీ చేశారు. పాల ఉత్పత్తిదారుల కుమార్తెలకు వినియోగించు కోవాలని డైరీ సూపర్వైజర్ ధనుర్యాన్, డైరీ సెక్రెటరీ నాలపట్ల శంకర్ గౌడ్ తెలిపారు.

## ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య, రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ యువజనఅధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్నారుల తో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్, నేరెళ్ళ మల్లేశం, మల్యాల అక్షయ్ కుమార్, ఎడవెల్లి సాగర్, వాలీబాల్ కోచ్, ఆశాలు, చిన్నారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన గంగాధర చందు

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ జన్మదినం సంద ర్భంగా కొత్తపెల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెంది న కరీంనగర్ అసెంబ్లీ నియో జకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు రక్తదానం చేశాడు. తన అభిమాన నాయకుని జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నాడు.

## మంత్రి పొన్నం జన్మదినం సందర్భంగా దర్గాలో పూజలు

**సూర్య, కరీంనగర్ టౌన్**



రాష్ట్ర రవాణా, బీసీ శంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58 జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని తీగల వంతెన పక్కన షేర్అలీ బాబ దర్గాలో పూల చదర్ సమర్పించి ప్రార్థన చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, లేయాఖ్ ఖాద్రీ, ఎండీ కలిమోద్దీన్, అబ్దుల్ రహేమాన్, సయ్యద్ కరీం, ఫెరోజ్, ఎండీ అజీం, జమీల్ ఉద్దీన్, ఆమెర్, సలీం పాషా, సాజిద్ హనీఫ్, బషీర్ జలీల్, అజీం, ఆసిఫ్, నజీర్ దర్గా ప్రెసిడెంట్ వాజీద్ భాయ్, నదీం పాల్గొన్నారు.

# సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ - మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు పరీక్ష నిర్వహణ**

**- 2136 మంది అభ్యర్థుల కోసం 7 పరీక్ష కేంద్రాలు సిద్ధం**

**- టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

సూర్య రాజన్న సిరిసిల్ల



జిల్లాలో మే 13న సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ,పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల నిమి త్తం మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు జరిగే టీజీ పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాస్తున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసి టివి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని అన్నారు.పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు అవసరమైన రూట్ లలో బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ చంద్రయ్య,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సెస్, ఆర్.టీ.సి, విద్యా, మున్సిపల్ శాఖల అది కారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తే కఠిన చర్యలు.

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్.**

**- అధిక శబ్దం కలిగించే 130 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం**

సూర్య జగిత్యాల:

ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దాన్ని కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వాహనదారులను హెచ్చరించారు. శబ్ద కాలుష్యాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాల పై జిల్లా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 130 వాహనాల సైలెన్సర్ల లను గురువారం జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ



ఇలాంటి చర్యలు వలన శబ్ద కాలుష్యంతో పాటు రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా తగ్గుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని కోరారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహనాలను గమనిస్తే సమీప పోలీసు అధికారులకు వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవింగ్ లైసెన్సును రద్దు చేయొచ్చు అన్నారు. ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగిస్తూనే ఉంటుంది. సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ ,టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ,ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ఠ కార్యాచరణ

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.గురువారం హార్టికల్చర్ శాఖ పని తీరు పై సంబంధిత శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ సీజన్ కు 1500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.1500 ఎకరాల లక్ష్య సాధనకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ఆసక్తి చూపుతున్న రైతుల నుంచి వెంటనే డ్రిప్, మొక్కల కోసం డిడి సేకరించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక 4 రోజులలో తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**- ఈనెల 17 లోగా మీ సేవలో దరఖాస్తు సమర్పించాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన భూ భారతి రెవిన్యూ చట్టం, 2025 (భూమి హక్కుల రికార్డు)ను తీసుకొచ్చిందని, ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ అనంత రం ఈ లైసెన్స్డ్ సర్వేయర్లను జిల్లాల్లో నియమిస్తారని తెలిపారు.సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ ఇప్పటికే నోటిఫికేషన్ ప్రచురించిందని తెలిపారు. 05.05.2025 నుండి 17.05.2025 వరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించనుందని పేర్కొన్నారు. 26.05.2025 నుండి 26.07.2025 వరకు (50 పని దినాలు) శిక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారి సహాయంతో ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం సర్వేయర్ల శిక్షణను అత్యంత జాగ్రత్తగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

# హోటల్ యజమాని ఔదార్యం

**- రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అంబులెన్స్ లో బాధితున్ని ఆసుపత్రికి తరలింపు**

**- సంఘటనా స్థలంలో దొరికిన లక్ష 50వేలు తిరిగి అప్పగింత**

సూర్య జగిత్యాల ప్రతినిధి




జగిత్యాల జిల్లా కేంద్రంలోని వల్ గల్ సమీపంలో ఎస్ఎన్ఎస్ హోటల్ ఎదురుగా గురువారం తెల్లవారుజామున ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంతో డివైడర్ ను ఢీకొని పడిపోయాడు. గమనించిన హోటల్ యజమాని సమీరుద్దీన్ ఆజాద్ వెంటనే 108 వాహనానికి సమాచారమిచ్చి స్వయంగా ఎక్కించి హాస్పిటల్ కు తరలించి తన ఔదార్యం చాటుకున్నాడు. అనంతరం డివైడర్ల మధ్యలో కనిపించిన ఓ కవర్లో ఉన్న లక్షా 50వేల రూపాయలు అందులో గాయపడిన వ్యక్తి మిత్రుడు సోను రాజ్ పుత్ (జమ్మూకాశ్మీర్) కు సంబంధించినవిగా గుర్తించి వారిని పిలిపించి డబ్బులు తిరిగి ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నాడు. ప్రజలన్ను మోసం చేసి డబ్బులు ఎత్తుకు పోతున్న ఈ రోజుల్లో గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాలను కాపాడటంతో పాటు చేతికి అందిన సొమ్మును తిరిగి అప్పగించిన సమీర్ ను పలువురు అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

సూర్య - మానకొండూర్ :

మానకొండూరు మండలం అన్నారం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గురువారం ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని పచ్చునూరు గ్రామం లో ఓ శుభ కార్యక్రమానికి మానకొండూరు గ్రామానికి చెందిన కొండ్ర సంజు, పచ్చునూర్ గ్రామానికి చెందిన దాసారం నర్సయ్య ఇద్దరు టి.ఎస్15ఎఫ్.బి 4695 షిఫ్ట్ కార్‌లో తిరిగి మానకొండూరు వైపు వస్తున్న క్రమంలో అన్నారం శివారులో కుడి వైపు ఉన్న కల్వర్టును కారు బలంగా ఢీకొట్టడంతో కారులో ఉన్న దాసరం నర్సయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కారు నడుపుతున్న కొండ్ర సంజు కి తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్ లో పైలెట్ బి. శ్రీనివాస్ రెడ్డి, టెక్నీషియన్ ఎస్.తిరుపతి రెడ్డి, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

**సూర్య కరీంనగర్**

దేశాన్ని , సైనికుల సాహసాన్ని కించపరుస్తూ "ఆపరేషన్ సింధూర్" ను ఎగతాళి చేసే విధంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలనికోరుతూ గురువారం రోజున బిజెపి శ్రేణులతో కలిసిజిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గమని, ఇది ముమ్మాటికి దేశద్రోహమే నన్నారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ సంతోషం వ్యక్తం



చేస్తుంటే, అర్బన్ నక్సలైట్లు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతే కాకుండా తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ,లేకుంటే భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్లే అవుతుందని పేర్కొన్నారు.టెర్రరిస్టులు మారణాయుధాలతో మనపై దాడి చేస్తుంటే, ఇలాంటి అర్బన్ నక్సలైట్లు ఆయుధాలు వాడకుండానే అంతకన్నా ఎక్కువే దేశంపై, దేశ సమగ్రతపై దాడి చేస్తున్నారని , ఇలాంటి దేశద్రోహ చర్యలకు పాల్పడే అర్బన్ నక్సలైట్లను కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసే దిశగా భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాల్సిన సమయంలో, సైనికుల మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఎంత మాత్రం క్షమార్హం కాదన్నారు. పోలీస్ కమిషనర్ ని కలిసిన వారిలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, నాయకులు లడ్డు ముందడ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్లో పొన్నం జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**

రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు ఈ సందర్భం గా పుల్లూరి స్వప్న



సదానందం మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నుండి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్.ఎస్.యూఐ రాష్ట్ర అధ్యక్షునిగా, మార్కెట్ చైర్మన్ గా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే దాడి జరిగినప్పటికీ కూడా వెనకడుగు వేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించి ప్రస్తుతం రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రిగా ప్రజలకు సేవలందిస్తున్నారని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కందాల తిరుపతి దొడ్డ శ్యాం కుమార్ ఎగ్గెటి సదానందం జమ్మికుంట అడితిదారులు కార్మికుల దాడువాయిల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ట్రేడర్స్ దాడువాయిలు హమాలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పొన్నం జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన కాంగ్రెస్ నేతలు

**సూర్య జమ్మికుంట**

బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ పుట్టినరోజు సందర్భంగా దేశిని కోటి ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కోటి మాట్లాడుతూ పున్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని కొనియాడారు నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ పే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన



గొప్ప నాయకుడన్నారు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ అమలు కోసం నిరంతరం పోరాడుతున్నాడు పొన్నం ప్రభాకర్ అన్న. అలాంటి గొప్ప నాయకుడు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు సుంకరి రమేష్ సాయిని రవి జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న .మారెపల్లి బిక్షపతి . ఎలగందుల స్వరూప శ్రీహరి .పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. దిడ్డి రామ్మోహన్. కుతాడి రాజన్న. గుల్లి పులమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న కాంగ్రెస్ నాయకులు పూదరి శివ .మరి రాంరెడ్డి. పంజాల అజయ్ ముద్దమల్ల రవి పోతుల శ్రీనివాస్ అశోక్ రాజ్ కుమార్ శ్రీను యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు ఎండి సజ్జు పాతకాల రమేష్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మంచిర్యాల చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్ర



మానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోతు శ్రవణ్ నాయక్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య ఎస్సీ సెల్ కన్వీనర్లు జీడి రమేష్, జుంజుపల్లి వివేక్ కాంగ్రెస్ నాయకులు కాడె శంకర్, దండి రవీందర్, మేడి అంజయ్య, అస్తపురం రమేష్, గాలి అనిల్, పెద్దిగారి తిరుపతి, కొట్టె ప్రభాకర్, షబానా హనీఫ్, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరం

**సూర్య కరీంనగర్**

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలు కరీంనగర్ లో సాధాసీదాగా జరిగాయి. ఉగ్రవాదంపై పోరులో భాగంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్యకు సంఘీభావంగా తన జన్మదిన వేడుకలకు బదులు సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గంగుల కమలాకర్ అభిమాని కొంకటి దిలీఫ్ కరీంనగర్ లో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో సుమారు పది మంది గంగుల అభిమానులు యూత్ సభ్యులు ఇందులో పాల్గొని రక్తదానం చేశారు. ఉగ్రవాద నిర్మూలనలో ప్రభుత్వానికి అండగా నిలువాలని



తమ అధినేత కేసీఆర్ సూచనలు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు రక్తదానం నిర్వహించామని గంగుల యూత్ తెలిపారు. సేకరించిన రక్తాన్ని ఆపరేషన్ సిందూర్ సైనిక సహాయార్థం ఉపయోగిస్తాం అని తెలిపారు మిత్రులందరికీ విజ్ఞప్తి ప్రస్తుతం అసలే వేసవికాలం ముందు ముందు రానున్న రోజులలో రక్త కొరత అనేది చాలా అధికంగా ఉంటుంది బ్లడ్ సెంటర్స్ లో రక్త నిలువలు అనేవి సరిగ్గా లేక చాలామంది పేషెంట్స్ ఇబ్బంది పడ్డారు దయచేసి అందరూ మంచి సేవా దృక్పథంతో ఈ యొక్క బ్లడ్ సమస్యను అర్థం చేసుకొని ఈ వేసవికాలంలో స్వచ్ఛందంగా సేవా దృక్పథంతో ముందుకు వచ్చి తమకి దగ్గర్లో ఉన్న బ్లడ్ సెంటర్స్ కి వెళ్ళి స్వచ్ఛందంగా రక్తదానం అనేది చేయాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమము లో తోటఅర్జున్, కొంకటి దిలీప్, కోలా సాయి, గాలిపెల్లి కుమార్,జనగామ కృష్ణ, యం.డి మెహరాజ్, కోలా హరీష్, వంగల శివారెడ్డి, పట్టెం ఉదయ్, హరీష్ తదితరులు ఈ సేవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రొఫెసర్ సుజాతను సస్పెండ్ చేయాలి

## -బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ

**సూర్య కరీంనగర్**

దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా, సైనికుల సాహసాన్ని కించపరిచేలా , ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి




సుజాత పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రోజున బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో యూనివర్సిటీ వద్ద నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ పెహల్గాంలో పాకిస్తాన్ ముష్కరులు ఒడిగొట్టిన దారుణానికి ప్రతీకారంగా "ఆపరేషన్ సింధూర్" పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యను యావత్ దేశ ప్రజలు హర్షిస్తుంటే, బాధ్యతయుత హోదాలో శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ , రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు సూరేపల్లి సుజాత సోషల్ మీడియా వేదిక అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యతాయుతమైన ప్రొఫెసర్ గా ఉంటూ సమాజానికి, విద్యార్థి లోకానికి ఆదర్శంగా ఉండాల్సిన సుజాత సమాజాన్ని తప్పుదోవపట్టించేలా, రెచ్చగొట్టేలా వ్యవహరించడమే కాకుండా తాజాగా సైనికుల వీరోచిత పోరాటాలను కించపరిచేలా వ్యవహరించిన నేపథ్యంలో ప్రొఫెసర్ సుజాత పై పై చట్టపరంగా చర్యలుతీసుకొని, సస్పెండ్ చేయాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# కొలనూర్ లో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**సూర్య ఓదెల**

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పి రాజయ్య గౌడ్ ఆధ్వర్యంలో కొలనూరు ప్రభుత్వ హాస్పటల్ లో గురువారము రోజున రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపండి చేయడం జరిగింది. అంతకముందు కేక్ కట్ చేసి గ్రామ కూడలిలో స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యం తో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కొలనూర్ లోని హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజా కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణకు చేసిన సేవలను కొనియా డడం



జరిగింది.ఇట్టి కార్యక్ర మానికి కాంగ్రెస్ నాయకులు దొడ్డి స్వామి, పల్లె నవీన్, దొడ్డి సదానందం, మహమ్మద్ అఫ్జల్, జిగురు రాజేందర్, జంగం సతీష్, కంది కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆగమ శాస్త్రం ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి ప్రణాళికలు చేయాలి

## - ఆలయంపై ఆధారపడే వారి వ్యాపారం దెబ్బ తినకుండా చూడాలి

## - వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణంలోవేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆయన నివాసంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ అంటేనే ప్రసిద్ధి చెందిన రాజన్న ఆలయమని, పాత తెలంగాణ, నిజం స్టేట్ కర్ణాటక, బీదర్ లలో అతిపెద్ద దేవాలయం, అలాంటి ఈ విశిష్టత కలిగిన దేవాలయాన్ని 1979లో పునర్ నిర్మాణం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ఆలయం మూసి వేసి అభివృద్ధి చేస్తాను అంటే భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇదీ ఏమి వారి పర్సనల్ ప్రాపర్టీ కాదు, ఒక ప్రసిద్ధిగాంచిన దేవాలయం అని, దైవ సేవలో వ్యక్తిగత అభిప్రాయాల కన్నా... ఆగమ శాస్త్రం వారి సలహాలతో ప్లాన్ చేయాలని వారికి సూచిస్తున్నామన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు 33ఎకరాల స్థలం సేకరించి ఈ ప్రాంతం అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ నాయకత్వంలో మీటింగ్ ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకొని...అన్ని వర్గాల ప్రజలతో చర్చలు జరిపిన తర్వాతనే అభివృద్ధి చేయడం



జరిగిందని గుర్తు చేశారు. ఆలయ విస్తరణను సీక్రెట్ గా పెట్టాల్సిన అవసరం ఏముందనీ ప్రశ్నించారు. ఇంట్లో పెళ్లి చేయాలంటానే అబ్బాయి, అమ్మాయిల అభిప్రాయం తీసుకుంట ారు... అలాంటిది ఎవరికి తెలియకుండా, కనీసం రాజన్న ఆలయ ఉద్యోగులు, బ్రాహ్మణుల కూడా పరిగణలోకి తీసుకోకుండా అభివృద్ధి నివేదికల తయారీ జూన్ 15న ఆలయాన్ని మూసివేస్తామని ప్రకటన ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బంద్ ప్రకటనతో రాజన్న సన్నిధికి వచ్చే భక్తులు, అవసరాల మీద ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతుండగా ఆందోళన చెందుతున్నారని వారికి కనీసం ప్రభుత్వం తరపున స్పష్టత ఇవ్వాలన్నారు. ఆలయ ప్లాన్, కోటి లింగాలను తీసేస్తాం, గోడలను జరుపుతాం అని అంటున్నారు... మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటూ పోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. పుర ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు అందరినీ పిలిచి మాట్లాడాలి.. రోడ్డు వెడల్పు అంశంలో బలవంతం చేయడం సైరంది కాదు. గుడి అభివృద్ధి పూర్తి అయిన తర్వాత రోడ్డు వెడల్పు చేయండి..అందరి జీవితాలు అన్ని రాజన్న ఆలయ దయతో నడుస్తున్నాయి... దేవుని కన్నా ఎవరు గొప్ప కాదు. అనవసరంగా ఎమ్మెల్యే పాపం మూటగట్టుకోకూడదని హితవు పలికారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్, మాజీ కౌన్సిలర్లు సిరిగిరి చందు, గోలి మహేష్, జోగిని శంకర్, సీనియర్ నాయకులు ప్రసాద్ రావు, నరాల దేవేందర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మల్లేశం, అంజద్ పాషా, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి, పోతూ అనిల్ కుమార్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్, సుంకపాక రాజు, రవిచంద్ర గౌడ్, కట్ట తిరుపతి, సందీప్, హింగే కుమార్, ఎండి అసద్, రాకేష్, అనిల్, ప్రమోద్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

**సూర్య కరీంనగర్**

ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలు కరీంనగర్ లో సాధాసీదాగా జరిగాయి. ఉగ్రవాదంపై పోరులో భాగంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్యకు సంఘీభావంగా తన జన్మదిన వేడుకలకు బదులు సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గంగుల కమలాకర్ యువత విభాగం సభ్యుల తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వంద మంది జీకే యూత్ సభ్యుల తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రొడ్డవేణి మధు, మాజీ కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్ర రాజు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు అయిత కిషన్ ప్రసాద్ లు ఇందులో పాల్గొని రక్తదానం చేశారు. ఉగ్రవాద నిర్మూలనలో ప్రభుత్వానికి అండగా నిలువాలని తమ అధినేత కేసీఆర్ సూచనలు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు రక్తదానం నిర్వహించామని జీకే



యూత్ నేతలు తెలిపారు. సేకరించిన రక్తాన్ని ఆపరేషన్ సిందూర్ సైనిక సహాయార్థం పంపిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు , మాజీ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు కిషన్ ప్రసాద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కలర్ సత్తన్న, యువత అధ్యక్షులు మొగిలోజు వెంకట్, జీకే యూత్ ప్రధాన కార్యదర్శి పొన్నం రాజు గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కరీంనగర్ పట్టణ మైనారిటీ శాఖ అధ్యక్షులు మీర్ సౌకత్ అలీ, కరీంనగర్ అసెంబ్లీ మైనారిటీ యువత అధ్యక్షులు నవాజ్ హుసేన్, జి కె యూత్ సభ్యులు బోనాల శ్రవణ్, క్రిపాల్ సింగ్, ప్రశాంత్ గౌడ్, సంతు శ్రావణ్, తాటి పవన్, పూసల శ్రీకాంత్, మేచినేని పవన్ కుమార్, జీవ్వాజీ హరికృష్ణ, చేల్లోజీ శ్రీనివాస్, కాకులమర్రి వరుణ్ రావు, మంతిని కిరణ్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ రావు, తమ్మి శెట్టి సాయి, నబియా, హనీఫ్, ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది వినీత్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం పై న్యాయవాదుల ర్యాలీ

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని, ఈ సక్సెస్ భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ అన్నారు. భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల లోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భారత్ -పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు నుంచి జాతీయ రహదారి వెంబడి బైకులపై




న్యాయవాదులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రధాన కూడళ్ల వద్ద బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ...పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు. ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్,జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సుతారి నవీన్ కుమార్,ఫసియొద్దీన్,లైబ్రరీ సెక్రెటరీ మర్రిపల్లి గంగాధర్,జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాసభక్తుల రాజశేఖర్,మరియు సీనియర్ న్యాయవాదులు గంగ్ర ప్రవీణ్ కుమార్, తోకల రమేష్, ఆడెపు వినోద్,గాంధారి శ్రీనివాస్,జూనియర్ న్యాయవాదులు అల్లె రాము, బద్రి సృజన్, లావుడ్యా రాకేష్, గణేష్,వివేక్,శ్రీనివాస్, అనిల్,రాజు, రాజేందర్,రమేష్,శివకుమార్ పాల్గొన్నారు.

# కోడె ప్రాణాలు కాపాడిన రాజన్న గోశాల సిబ్బంది

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని పార్వతీపురం ధర్మశాల వెనుక గల విఐపి రోడ్డు నందు దిక్కుతోచని స్థితిలో ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న గుర్తు తెలియని కోడెను అటు వైపుగా వెళుతున్న ఆలయ సిబ్బంది గుర్తించి, త్వరితగతిన స్పందించి దేవాలయ గోశాలకు సంబంధించిన అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ తరుణ్ ఆధ్వర్యంలో కోడెకు చికిత్స అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కోడెమ్రొక్కు రూపేనా సమర్పించడానికి పాలు మరిచిన కోడెలను, జెర్సీ జాతికి సంబంధించినవి కాని కోడెలను, ఎటువంటి అంగవైకల్యం లేని కోడెలను, ఆరోగ్యంగా ఉండే కోడెలను మాత్రమే సమర్పించగలరని, సుదూర ప్రాంతాల నుంచి కోడెలను వాహనాలలో తీసుకువచ్చే సమయంలో కోడెలకు దెబ్బలు తాకకుండా ఉండేలా, ఆలయ గోశాల నుండి కోడెను తీసుకొని నేరుగా స్వామివారికి సమర్పించు మొక్కు తీర్చుకొనుటకు నిజ కోడె పేరుతో దేవాలయము నందు కోడె మ్రొక్కు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సౌకర్యాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# నిరుద్యోగులకు అందని ద్రాక్ష గా మారిన రాజీవ్ యువ వికాస్

## - బీఎస్ పి నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ వికాసం స్కీం అందని ద్రాక్షగా మారిందని బీఎస్ పి పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి జనగామ రవి కుమార్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ వికాసం స్కీం లో సిబిల్ తప్పనిసరి చేయడం చాలా దారుణమని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ స్కీమ్ ప్రైవేట్ బ్యాంకులు లాగా సిబిల్ ను తప్పనిసరి చేయడం ద్వారా యువత తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. దేశాన్ని దోచుకొని వందల కోట్లు ఎగ్గొట్టే బడా కార్పొరేటర్లకు లేని కండిషన్లు, నిరుద్యోగులకు ఎందుకు అని, తక్షణమే సిబిల్ నుండి యువతకు మినహాయింపు ఇవ్వకుంటే బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమాలు చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుగురాల సదానందం, పాల్గొన్నారు.

# చందుర్తి లో ఘనంగా దుర్గాదేవి బోనాలు


**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో స్థానిక అటవీ ప్రాంత సమీపములో కొలువై ఉన్న నవరత్నాల దుర్గాదేవి అమ్మవారికి గ్రామస్తులు గురువారం రోజున ఘనంగా బోనాలు సమర్పించుకున్నారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన దారం నరసయ్య కుటుంబ సభ్యులు గ్రామస్తుల సహకారంతో అమ్మవారికి ఆలయాన్ని నిర్మించి అమ్మవారిని ప్రతిష్టాపన చేయగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు బోనాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకుంటారు. అమ్మవారి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా గురువారం రోజున గ్రామములోని మహిళలు అమ్మవారికి బోనం వండి అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్థనారీశ్వరులు బోనం ఎత్తి డప్పు వాయిద్యాల మధ్య ఆటపాటలతో అమ్మవారి ఆలయానికి బయలుదేరే తీరు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ దారం నరసయ్య కుటుంబ సభ్యులు. సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి వివిధ పార్టీల మండల అధ్యక్షులు వివిధ పార్టీల మండల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకల సందర్భంగా మల్యాల మండల కేంద్రం బ్లాక్ సోనియా గాంధీ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి కంచర్ల లక్ష్మణ చారి నేరెళ్ల సతీష్ రెడ్డి తాళ్ల హరినాథ్ కటకం వినయ్ దూడం రామాంజనేయులు కొండబత్తిని అనిల్ కుమార్ నల్లపు మల్లేశం రైతులు పాల్గొన్నారు.

# మంత్రికి ప్రత్యేక పూజలు

## - ఆలయం ముందు కేక్ కట్ చేసిన మంత్రి



**సూర్య చిగురుమామిడి**

మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,కార్యకర్తలు, నాయకులు,అభిమానులు,ప్రజలు మంత్రి పొన్నంకు ఆలయం వద్ద ఘన స్వాగతం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయం ముందు కార్యకర్తల సందడి మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ,నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేలా తనకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు.దేశ సరిహద్దుల్లో జరుగుతున్న పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు ఎక్కడ కూడా తగ్గకుండా భారత సైన్యం అంతర్గతంగా రక్షించుకుంటూ,సరిహద్దులను కాపాడుకుంటూ,ఎదుటివారికి ప్రవేశం లేకుండా కఠినంగా వ్యవహరిస్తు చర్యలు తీసుకుంటున్న సందర్భంగా వారికి మద్దతుతోపాటు వారికి అభినందనలు తెలిపారు.రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వం మరింత అంతర్గతంగా పక్క దేశాలతోటి కఠినంగా గట్టిగా ఉంటూ ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆలయ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తాహాశిల్దార్ ముద్దసాని రమేష్, ఆలయ చైర్మన్ చొల్లోటి శంకరయ్య, అర్చకులు శేషం నరసింహ చార్యులు,శేషం సుధీర్ చార్యులు,కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,బొలిశెట్టి శివయ్య, ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,చిట్టుమల రవీందర్,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,ఆలయ కార్యనిర్వాహణ అధికారి బూట్ల కవిత,మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్,కాటం సంపత్ రెడ్డి,పోటు మల్లారెడ్డి, ఎనగందుల లక్ష్మణ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఓరుగంటి భారతీదేవి,పోలు స్వప్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,మహమ్మద్ షాబుద్దీన్,అందే మేకల పరశు రాములు,పచ్చిమట్ల జగన్,గట్టు ప్రశాంత్,బోయిని వంశీకృష్ణ,ఎనగందుల శివకుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ తో సమావేశం అయినజువ్వడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనుల కోసం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో సమావేశం అయ్యారు.కోరుట్ల పట్టణంలోని సహాయ రవాణా అధికారి (ఆర్టీవో )కార్యాలయానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాల్సిందిగా విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. దీంతోపాటు కోరుట్ల నియోజకవర్గంలోఇటీవల కురిసిన వర్షం ఈదురుగాలుల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం జన్మదినం సందర్భంగా మామిడి మొక్క నాటి భక్తిని చాటిన వంగ రామకృష్ణ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రం లోని సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58 వ జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రికి రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ గుడి ఆవరణలో మామిడి మొక్క నాటి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మహేష్ గౌడ్, రేణుకా ఎల్లమ్మ దేవస్థాన చైర్మెన్ నాగపురి సంపత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బినవేని మహిపాల్, పరకాల విజయ్,భోగం మహేందర్, మురహరి రాజు, ఎండి రఫి, దేవాలయ డైరెక్టర్లు బొమ్మిడి సతీష్, నేరెళ్ల వెంకటరాజ్యం, సంతోష్, ఆంజనేయులు, ప్రెసిడెంట్ తిరుపతి, కొండ వీరన్న, కొండ కుమార్, కొండ చంటి,భూమయ్య, రాజయ్య, మహేందర్, ఉమ్మగోని శ్రీనివాస్, శ్రీపతి రాజు పాల్గొన్నారు.



## చొప్పదండి డివిజన్ ఆత్మ చైర్మన్ గా గుర్రం రాజేందర్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**

వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఏటీఎంఏ) చొప్పదండి డివిజన్ (చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాలు) చైర్మన్ గా చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం రాజేందర్ రెడ్డి నియమితులయ్యారు. రాజేందర్ రెడ్డి గతం లో చొప్పదండి ఉప సర్పంచ్ గా, సర్పంచ్ గా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా పని చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాజేందర్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలియ జేశారు. రాబోవు రోజుల్లో మూడు మండలాల రైతులకు అధికారులతో కలిసి వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అధిక దిగుబడులు పొందే విషయంలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, చుప్ప శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, గడమల్ల గంగారాం, గుంటి స్వరూప, కోలపురి శ్రీకాంత్, తోడేటి దేవిడ్, నూనె చందు, పాలూరి ప్రసాద్, మారం శ్రీనివాస్, కొత్తూరు అజయ్, మామిడి శ్రవణ్, సోమిడి శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, రజాక్, నూనె శేఖర్, గన్ను సంతోష్ రెడ్డి, అజయ్ వర్మ, మస్తాన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**సూర్యమల్యాల**



పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 15 సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర లో నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మండల బిజెపి నాయకులుఅన్నారు గురువారం బిజెపిమండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక మార్కండేయ గుడి ఆవరణలో పోస్టర్ ను ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాత్రలో హిందూ బంధు వులందరూ అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు కోరారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. బొట్ల ప్రసాద్. యాగంటి లక్ష్మీనారాయణ. కిల్లేటి రమేష్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. సామ మైపాల్. కోను శ్రీనివాస్. మల్లేశం యాదవ్. గంగాధర్. నీలం రవి. సంతోష్. గుండేటి గంగారం. హరీష్. హర్షవర్ధన్. ఆనందం. శ్రీధర్ గౌడ్. అడ్వకేట్ నరసయ్య. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ల గర్వకారణం ఆపరేషన్ "సిందూర్".

### - ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పాల్గాం ప్రాంతంలో హిందువులను టార్గెట్ చేసిన ఉగ్రవాద సంస్థలపై మెరుపు దాడి నిర్వహించి ఆపరేషన్ "సింధూర్" విజయవంతం భారతదేశ ఆర్మీ జవాన్ల గర్వకారణమని బిజెపి నాయకులు పేర్కొన్నారు. పహల్గాం ప్రాంతంలో హిందువులను మాత్రమే టార్గెట్ చేసిన ఉగ్రవాద సంస్థలపై పక్షం రోజుల్లోనే మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో బుధవారం రాత్రి ఒంటిగంట ఐదు నిమిషాల నుండి 25 నిమిషాలలో 9 నగరాలు 21 ప్రాంతాలలో 24 క్షిపణి దాడులు చేసి 80 మంది ఉగ్రవాదులను హతమార్చడం భారతీయులు గర్వించదగ్గ విషయమన్నారు.పహల్గాం లో 26 మంది హిందువుల ప్రాణాలు తీసి మహిళల సింధూరాన్ని పోగొట్టు కున్న మహిళల చేతనే ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రపంచంలో మొదటిసారి ఇద్దరు మహిళా ఆర్మీ అధికారులు సోఫియా కురిషి , వ్యోమిక సింగ్ లతో ఆపరేషన్ సింధూర్ చేపట్టడం విశేషమన్నారు. ప్రపంచ దేశాలలో పాకిస్తాన్ ను ఏకాకిని చేసి పాకిస్తాన్ పై మెరుపు దాడి చేసి భారతీయ పౌరులు గర్వపడేలా చేసిన మోడీ కి బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పుల కుమార్, బిజెపి నాయకులు గరిడే కిషన్, ఎలగందుల సంతోష్ ,చోప్పరి సదానందం, గుల్భం రాజేష్, కారుపాకల శంకర్ , దుస్స సాయి ,కొత్తగట్టు నాగరాజు, పాల శంకర్, బంగారి సతీష్ పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి...

### - గర్జనపల్లి క్యాంప్ ను సందర్శించిన మండల విద్యాధికారి

### - విద్యార్థుల అనూహ్య స్పందన

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామం విద్యార్థుల వేసవికాల సెలవులను సమ్మర్ క్యాంపు ద్వారా సద్వినియోగం చేసుకోవాలని వీర్నపల్లి మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ అన్నారు.గురువారం మండలంలోని గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును సందర్శించారు. క్యాంప్ లో స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ మ్యాథ్స్, డాన్స్, చెస్, యోగా ,డ్రాయింగ్, తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు నేర్చుకున్న విషయాలను మరిచిపోకుండా తమకు ఇష్టమైన రంగంలో నిష్ణాతులుగా ఎదగడానికి ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాగా సమ్మర్ క్యాంపుకు అనూహ్య స్పందన వచ్చినట్లు, క్యాంపు ద్వారా 70 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నట్లు క్యాంప్ ఇన్చార్జి తిరుపతి యాదవ్ తెలిపారు.ఈకార్యక్రమంలో క్యాంప్ ఇంచార్జ్ తిరుపతి జాదవ్, స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, గజ్జెల ప్రశాంత్, న్యాత రాజశేఖర్, ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్, ఇన్స్ట్రక్టర్ లు సుజాత, వినీత, వెన్నెల,లావణ్య పాల్గొన్నారు.

## చొప్పదండి లో ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**4సూర్య, చొప్పదండి**




తెలంగాణ రాష్ట్ర రవాణా%ఃడ% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి నాయకులు గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పొన్నం నేడు రాష్ట్ర మంత్రి గా ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,రామడుగు మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్,మాజీ ఎంపీపీ ఒళ్ళల కృషహారి, ముద్దాసని రంగన్న,గుర్రం రమేష్ గౌడ్,కడారి శంకర్,మావూరపు రాములు, మునిగల చందు,నెరుమాట్ల మల్లేశం, గుంటీ స్వరూప,కొట్టే చంద్రయ్య,ఇర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,బాలకృష్ణ,సత్తు శ్రీనివాస్,ఆకుల సురేష్,పెద్ది రాజేందర్, కొలపురి శ్రీకాంత్,పలూరి ప్రసాద్, జహంగీర్,పిట్టల వెంకటేష్,నూనె చందు,నూనె శేఖర్, గడమళ్ళ గంగారం,సోమిడి శ్రీనివాస్,మేడి శంభయ్య,గంగరాజు ,చన్ పాషా,ఎలుగు రాజేందర్,%ఎం% రజాక్, మస్తాన్,రాజేందర్ రెడ్డి,రమేష్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గంభీరావుపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్తూపం వద్ద టపాసులు కాల్చి,జన్మదిన కేక్ ను కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్ నాయకులు శంకర్ స్వామి రాజశేఖర్ లక్ష్మణ్ శ్రీనివాస్ బాలయ్య భాస్కర్ పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి.

**- ఏఐఎస్ఎఫ్. జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ - శ్రీ చైతన్యలో అడ్మిషన్ చేసి బాధపడవద్దు**

**సూర్య, ఇల్లంతకుంట.**



ఇల్లంతకుంట మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ అన్నారు.సిరిసిల్ల బ్రాంచ్ కి చెందిన శ్రీ చైతన్య కార్పొరేట్ యాజమాన్యం ఎలాంటి అనుమతి లేకుండా మండలంలోని పలు గ్రామాలలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నరన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆ పాఠశాలను రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఏలాంటి పర్మిషన్ రాకముందే శ్రీ చైతన్య పాఠశాల ముందస్తు అడ్మిషన్లు ప్రారంభం చేశారాని పిఆర్ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫిజులతో రాష్ట్రంలో విద్యార్థుల బలి తీసుకుంటున్న సంస్థ శ్రీ చైతన్య అని హెగ్దేవా చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణం ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల రావటమే అన్నారు. పాఠశాలలో చదువులు చెప్పానికి వెళ్లె వారికి 25 అడ్మిషన్లు తీసుకురావాలని టార్గెట్ పెట్టి ప్రలోభలకు గురి చేస్తున్న పరిస్థితి అన్నారు. ముందస్తు అడ్మిషన్ల కోసం తిరిగితే ఊరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష దాడులకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## క్యాన్సర్ బాధితునికి నానేస్తం ఆర్థిక సహాయం.

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామానికి చెందిన తాండ్ర భూమయ్య గొంతు క్యాన్సర్ తో బాధపడుతుండగా గురువారం నా నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.6వేల ఆర్థిక సహాయం అందజేశారు. గత ఏడాదిన్నర కాలంగా భూమయ్య గొంతు క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స కోసం ఆసుపత్రిలో రూ.3 లక్షల వరకు ఖర్చు చేసి అప్పుల పాలైనట్లు బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. భూమయ్యకు భార్య కౌసల్య తో పాటు పెళ్లీడుకు వచ్చిన ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ప్రతినెల చికిత్స కోసం రూ.25 వేల వరకు ఖర్చవుతుందని, నిరుపేద దళిత కుటుంబమైన తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలను వేడుకుంటున్నాడు. దీంతో ఎలిగేడ ులోని నా నేస్తం స్వచ్ఛంద సంస్థ స్పందించి ఆర్థిక చేతను అందించారు. ఈ సందర్భంగా నా నేస్తం సంస్థ అధ్యక్షులు కట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణ, పూర్వ అధ్యక్షులు పెంట శ్రీనివాస్, బూర్ల వెంకటేశ్వర్లు, ఆసంపల్లి శంకర్, భూసారపు శ్రీనివాస్, కొత్తిరెడ్డి మల్లారెడ్డి,కట్ల సత్యం నకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో రామగుండం బల్దియా టాప్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నగర పాలక సంస్థ ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల కోసం ప్రవేశపెట్టిన ఎర్లీ బర్డ్ ఆఫర్ ద్వారా మిగతా కార్పొరేషన్ల కంటే ఎక్కువగా ఆస్తి పన్ను వసూలు చేసి రికార్డు సృష్టించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025- 26 ఆస్తిపన్ను చెల్లించిన వారికి పన్ను మొత్తంలో ఐదు శాతం రాయితీ ప్రకటిస్తూ ప్రభుత్వం ఏప్రిల్ మొదటి వారంలో ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించింది. ఎర్లీ బర్డ్ ఆఫర్ గడువు మొదట ఏప్రిల్ 30 తో ముగిసిపోయినప్పటికీ ప్రజల అభ్యర్థన మేరకు మే 7 వరకు ప్రభుత్వం పొడిగించింది. గడువు ముగిసిపోయే సమయానికి రామగుండం నగర పాలక సంస్థ 47.91 శాతం పన్ను వసూలు సాధించి ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే ప్రథమ ప్రథమ స్థానంలో, రాష్ట్రంలోని 151 పట్టణ స్థానిక సంస్థల్లో నాలుగవ స్థానంలో నిలిచింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో 51,033 ఆస్తి పన్ను అస్సెసె స్మెంట్లు ఉండగా మొత్తం పన్ను డిమాండ్ రూ.19.14 కోట్లు ఉంది. ఇందు లో 13, 915 పన్ను అస్సెస్మెంట్ల నుండి రూ 9.7 కోట్లు వసూలు చేశారు. రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీ ఎప్పటికప్పుడు పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తూ సిబ్బందికి మార్గ నిర్దేశం చేయడంతో స్వల్ప వ్యవధి లోనే రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించింది. పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ముందంజలో ఉండడానికి కృషి చేసిన డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఆర్ఓ ఆంజనేయులు, ఆర్ఐ లు శంకర్ రావు, ఖాజా, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లను కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ అభినందించారు.

## మండల పరిషత్ లో పలు అంశాలపై చర్చ.

**సూర్య ఓదెల**

ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య హాజరై పలు అంశాలను చర్చించడం జరిగింది. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, సిగ్రిగేషన్ షెడ్ నిర్వహణ , వర్మీ కంపోస్టు తయారీ , పీఎం విశ్వకర్మ , పొడి చెత్త అమ్మకం,గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇన్సూరెన్స్ రెన్యువల్ , గ్రామపంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ గురించి, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మంచినీటి సమస్యలు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ఇన్ టైం , అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అర్హులైన వారికి రాజీవ్ యువ వికాసం మొదలగు అంశాలపై చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఎంపీడీవో తిరుపతి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కూలీ రేటును పెంచాలంటూ కార్మికుల ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వ చీరలకు సంబంధించి వార్పిన్ కార్మికులకు పని తగ్గ కూలీ పెంచి నిర్ణయించాలనే డిమాండ్ తో చేస్తున్న సమ్మె మూడవ రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా గురువారం రోజున బి.వై.నగర్ లోని సిఐటియు కార్యాలయం నుండి కార్మికులందరూ బైకు ర్యాలీగా కలెక్టర్ ఆఫీస్ కు చేరుకొని ప్రభుత్వ చీరలకు సంబంధించి వార్పిన్ కార్మికులకు పెరిగిన పని భారానికి అనుగుణంగా యజమానులు కూలి పెంచి ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యంలు మాట్లాడుతూ ప్రభుత్వ చీరలకు మీటర్ కు రెండు రూపాయలు అదనంగా పెంచినా యజమానులు కార్మికులకు నష్టం జరిగే విధంగా కూలి పెంచకుండా కార్మికుల పొట్టలుకొట్టే విధానాన్ని అవలంబిస్తున్నారని మండిపడ్డారు.జిల్లా కలెక్టర్ వెంటనే యజమానులతో చర్చలు జరిపించి కూలీ పెంచి విధంగా చర్యలు తీసుకొని సమ్మె విరమింప చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు వార్పిన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఉడుత రవి,యూనియన్ నాయకులు మచ్చ వేణు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు సేఫ్టీ గార్డ్స్ అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని సిహెచ్ పి లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ) ఆర్జీ-3 ఇంఛార్జి ఉడుత శంకర్ యాదవ్ చేతుల మీదుగా సేఫ్టీ గార్డ్స్ అందచేశారు. కాంట్రాక్టు కార్మికులకు సేఫ్టీ గార్డ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కుడికాల అశోక్, నాడెం సమ్మయ్య,ఐఎన్టీయూసీ ఓసీపీ-1 ఫిట్ సెక్రటరీ కిషన్ నాయక్, బ్రాంచ్ సెక్రటరీ మల్లూరి మల్లారెడ్డి, ఓసీపీ-1 ఇంచార్జి శ్రీకాంత్, ఫిట్ సెక్రటరీ మహేందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల మధ్య జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగే ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడాకారుల మధ్య హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య తన కుమారుడు కేంసారపు సాయి త్రినిష్ జన్మదిన వేడుకలు గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు క్రీడాకారుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పిల్లలకు కోడిగుడ్లు, అరటిపండ్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు పిల్లల మధ్య, క్రీడాకారుల మధ్య జరుపుకోవడం సంతోషదాయమని, హోటల్ ల, డాబాలలో పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం కన్నా పిల్లల మధ్య చేసుకోవడం మంచిదని అన్నారు. చాలా మంది పుట్టినరోజు వేడుకల పేరుతో డబ్బు వృధా చేయడం చాలా మంది తల్లిదండ్రులకు అలవాటని, కానీ పది మంది మధ్య జరుపుకోవడం, వారి సంతోషంలో పాలుపంచుకోవడం పిల్లల్లో ఉన్నత భావాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ముక్క రమేష్, వేల్పుల రత్నం, సాదుల రవీందర్, ఈశ్వర్ రెడ్డి, ప్రభాకర్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ప్రతాపరాజు, రమేష్, అనిల్, వినయ్, శ్రీనివాస్, రమేష్, వీరస్వామి, గోవర్ధన్, మతిన్, మక్కపల్లి రమేష్, ఎ%శీ%పటి సతీష్, సమ్మయ్య, శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయుడు వేముల రవి కుమార్, బొడిగె తిరుపతి, సంఘ ఐలయ్య, ఎస్కే జలీల్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**- ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును పంపిణి లో ప్రభుత్వ విప్**

**సూర్య చందుర్తి**



ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆదిశ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోనీ శ్రీరాముల సత్తమ్మకు 3 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్య శ్రీ ని 10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు.. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు..గత ప్రభుత్వంలో అసలు ఎల్విసి అంటేనే తెలియధని ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఉపయోగపడేల అనేక మందికి ఎల్విసి లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల, గ్రామకాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కుంటాను కబ్జా కు గురి చేసిన వారిపై కేసు నమోదు

**సూర్య కొడిమ్యాల్**

చెరువు కుంట ను కబ్జా చేసిన వారిపై కేసు కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ శివారులో బురుకుంట ను సబ్బనవేణి అంజయ్య వనిత బూరుగు కుంటాను జెసిపి తో చదును చేశారు నీటిపారుదల అడ్డగించినందుకు వారిపై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గంట రాజేష్ ఖన్నా ఫిర్యాదు మేరకు ఎస్సై సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్ఐ తెలిపారు.



## సైన్యం చర్యలను సమర్థిస్తూ ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**

పహల్గాం ఉగ్రదాడుల అనంతరం భారత సైన్యం ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సింధూర పేరిట సైన్యం చేసిన దాడులను సమర్థిస్తూ గురువారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో బుడగ జంగం సంగ%శీ% ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ జెండా పట్టుకొని సైనికులకు సెల్యూట్ చేశారు. మన దేశం పై ఉగ్రవాదులు శత్రు దేశాలు దాడి చేస్తే తగిన బుద్ధి చెబుతామని సైన్యం చర్యలు నిరూపించాయని అన్నారు ప్రతి భారతీయుడు సైన్యానికి అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, తూర్పాటి లింగయ్య, అంజి, మధు, రమేష్, అనిల్, రజినీస్, మల్లయ్య, దుర్గయ్య, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**- ధాన్యం కొనుగోలు, రవాణా అంశాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**సూర్య రాజన్న సిరిసిల్ల**

కొనుగోలు కేంద్రాలలో కోనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 244 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 1 లక్షా 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. గంభీర్ రావు పేట్, రుద్రంగి, వీర్నపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు ఇబ్బందులు వస్తున్నాయని, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర రవాణా వాహనాలు, హామాలీల సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు.రవాణా వాహనాలు సరఫరా చేయని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం దిగుబడి చేసుకొని రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ప్రతి మండలంలో అధికారులు చోరవ తీసుకుని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు జరిగేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ త్వరగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అవసరమైతే ఎస్మా చట్టం డిఫాల్ట్ రైస్ మిల్లుల, రవాణా కాంట్రాక్టర్ మీద ప్రయోగించాలని, ఎక్కడైనా ఇతర ప్రాంత హామాలీలు అనే సాకుతో పనికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు సరఫరా చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డీ.టి.ఓ. వి.లక్ష్మణ్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ శిక్షణకు ఏరోవిజన్ డ్రోన్ ల్యాబ్‌తో కిట్స్ ఎంఓయు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



గ్రామీణ యువతకు డ్రోన్ శిక్షణ కొరకు ఏరో విజన్ డ్రోన్ ల్యాబ్ వారితో హుజురాబాద్ మండలం సింగాపూర్‌లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎంఓయు కుదుర్చుకున్నదని కళాశాల సెక్రటరీ మాజీ శాసన సభ్యుడు వి. సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ యువతకు డ్రోన్ నిర్వహణకు శిక్షణ ఇచ్చేందుకు ఏఐసిటిఈ వారు దేశము మొత్తము నుండి 31 కళాశాలలను ఎంపిక చేశారని, అందులో కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఒకటి అని ఆయన అన్నారు. ఈ ఆధునిక కాలంలో వ్యవసాయం, వివిధ పనులను డ్రోన్ల ద్వారా సులభంగా చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం యువతకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందిని, అధ్యాపకులను కళాశాల చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. ఇంద్రనీల్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్, డ్రోన్ ల్యాబ్ ఇంచార్జి మెకానికల్ డీన్ డాక్టర్ ఎం.వి. సతీష్ కుమార్, ఏ.వి.పి.ఎల్ రీజనల్ మేనేజర్ అరుణ్ రెడ్డి, కొమురయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత సైన్యానికి సెల్యూట్

**- మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలి**

**- కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళ వారం అర్ధరాత్రి పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిక్షణా శిబిరా లపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి స్పందిస్తూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మానవాళికి నష్టం కలి గించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం లాంటి ఏ చర్య అయినా కూకటివేళ్ళతో పెకిలించి వేయాలి. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పనంగా పెట్టి వీరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందాం. భారతీయుడైనందుకు గర్విస్తున్నాను అని తెలిపారు.

## ఎస్.ఆర్.కె డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణీ

**సూర్య - మానకొండూర్**

ఎస్.ఆర్.కె డైరీ అధ్వర్యంలో మండలంలోని వేగురుపల్లి గ్రామంలో పుస్తె మట్టెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం డైరీ అధ్యక్షులు చైర్మన్ బండారి మారుతీ ఆధ్వర్యంలో పాడి రైతు మందల లక్ష్మి-రవీందర్ రెడ్డి గార్ల కూతురు అనూష వివాహానికి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.కె డైరీ సీఈఓ రాజేందర్ రావు, జీఎం.రమేష్ రెడ్డి, అకౌంట్ మేనేజర్ నర్సింహస్వామి,సతీష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,రూట్ సూపర్ వైజర్ జె. ఆదర్శ్, టి.సంతోష్, ఏజెంట్ బత్తిని శ్రీనివాస్ పాడి రైతులు తదితరులు ఉన్నారు.

## పాకిస్తాన్ పౌరులని వెంటనే పంపించాలని వినతి

**సూర్య, చొప్పదండి**



పహల్గామ దాడికి నిరసనగా తెలంగాణలో ఉన్న పాకిస్తాన్ పౌరులను వెంటనే వెనక్కి పంపించాలని భారతీయ జనతా పార్టీ చొప్పదండి రూరల్ శాఖ ఆధ్వర్యంలో చొప్పదండి తహసిల్దార్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్ల గట్టయ్య, సీనియర్ నాయకులు విలాసాగరం అంజయ్య,కళ్లెం జగన్మోహన్‌రెడ్డి, వెంకటస్వామి,పెద్ది వీరేశం,దుశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కుక్కల అంజయ్య, జక్కుల అంజయ్య, గుండె వెంకటేష్, ఎడ్ల సురేష్, ముద్దం చందు, బద్దెనపల్లి రాజేందర్,చాతర్ల శ్రీనివాస్, అమ్మనగంటి మహేష్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి మండల మున్నూరు కాపు నూతన కార్యవర్గం ను గురువారం ఎన్నుకున్నారు. చొప్పదండి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆదేశాల మేరకు చొప్పదండి నియోజకవర్గం కాపు సంఘం ఇన్చార్జులు మడ్లపల్లి శ్రీనివాస్,పుల్కం గంగయ్య, కోలా ప్రభాకర్, తోట కృష్ణ, గాండ్ల లక్ష్మణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా మల్యాల మహేందర్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షునిగా మునిగాల తిరుపతి, కొత్త హనుమాన్లు,ప్రధాన కార్యదర్శిగా అమిరిశెట్టి వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా పబ్బ శ్రీనివాస్,పేరుక శ్రీనివాస్ కోశాధికారిగా చుప్ప శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా ఉప్పు కరుణాకర్,కటకం లక్ష్మయ్య,గాండ్ల విజయ్, జిల్లాల విజయ్, బచ్చు నర్సయ్యలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జక్కన్న అంజయ్య తోట కోటేష్, కొట్టే అశోక్, మునిగాల రాజేందర్,మంగళరం మల్లారెడ్డి,పలు గ్రామాల మున్నూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు పోరు యాత్ర

**- బారి ర్యాలీ తీసిన మహిళలు**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం, సామాజిక బాధ్యతగా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా చిగురుమామిడి మండలంలో మూడవ రోజు ఓగాలాపూర్, ఇందుర్తీ, నవాపేట్,గ్రామాలలో జేఏసీ,ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు.తెలంగాణ సాంస్కృతిక కళాకారుల పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి,గ్రామాలలో జెఎసి డ్రగ్స్ వల్ల జరిగే అనర్ధాలను ప్రజలకు వివరించారు.సమాజంలో ఉన్న ప్రతి వర్గం పార్టీలకతీతంగా ఏకమై డ్రగ్సనీ నిర్మూలించినప్పుడే యువతను కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు రఘునాథ రెడ్డి, చింతపూల నరేందర్, సెక్రటరీ, నియోజకవర్గం కోఆర్డినేటర్ సారయ్య, ఏపిఎం సంపత్, వెంకటేశ్వర్లు, మహిళా సంఘాలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మదినంను పురస్కరించుకొని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు హైదరాబాద్‌లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షించారు.

## ప్రొఫెసర్ సుజాత సూరేపల్లిని వెంటనే సస్పెండ్ చేయాలి

**సూర్య కరీంనగర్**



ప్రొఫెసర్ సుజాత సూరేపల్లిని వెంటనే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి అని బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్‌పై దేశాన్ని కించపరిచే విధంగా, సైనికుల సాహసాని ఎగతాళి చేసే విధంగా పోస్ట్ చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు సురేపల్లి సుజాతపై వెంటనే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేస్తు న్నాం.సుజాత విద్య వ్యవస్థలో ఉంటూ ద్వేషాన్ని నూరిపోస్తూ, విద్యార్థుల జీవితాలను చిన్న భిన్నం చేస్తున్న విద్యా కమిషన్ సలహాదారు పదవి నుండి తొలగించి ఆమెను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర బిసి, సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను ఆయన 58వ జన్మదిన సందర్భంగా హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయ కులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ అభివృ ద్ధిలో కూడా ముందున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల మహేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేతిరి సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, ఐలయ్య యాదవ్, వడ్డేపల్లి కొమురయ్య, జున్నుతుల మధుకర్ రెడ్డి, డైరెక్టర్ మాదాసు సునీల్, కర్ర రాంగోపాల్ రెడ్డి,



దూలం సమ్మయ్య, ఒరేం శ్రీనివాస్, అడిగొప్పుల సంపత్, ఉపేందర్ రెడ్డి, మసాడి చొక్కా రావు, కుమార్, కర్ర తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.